ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 08, డిసెంబర్ 2024 16 పేజీలు






## రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

16వ పేజీలో...



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో.. భూకంపం

## విచ్చలవిడి రిజిస్ట్రేషన్లు

గిరిజన చట్టాలకు నిప్పుపెట్టి కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బరితెగింపు రిజిస్ట్రేషన్లు చేసి పారేసినట్లు పట్టణంలో ప్రచారం సాగుతున్నది. రికార్డుల్లోకి వెళ్ళి పరిశీలిస్తే తప్ప ఇంతటి ప్రాధాన్యతగల ఆరోపణలను ఇదిమిద్ధంగా ధృవీకరించలేం కానీ., ఆఫీస్ వర్గాలు, కొందరు డాక్యుమెంట్ రైటర్ల మధ్య నడుస్తున్న చర్చని గమనిస్తే మాత్రం రూ.కోట్ల విలువైన భూములు 1/70 సవరణ నిబంధనలకు విరుద్ధంగా చేతులు మారిపోయినట్లు తెలుస్తున్నది. స్థానిక కార్యాలయ చరిత్రలోనే అతిపెద్ద స్కాంగా అభివర్ణింపబడుతున్న దీని నేపధ్యం ఇలా ఉన్నది.

ప్రభాతవార్త ప్రతినిధి-కొత్తగూడెం

- ట్రైబల్ ఏరియాని దూసేశారా ?
- 1/70 పరిధిలో బరితెగింపు
- రూ.కోట్ల విలువైన భూములు క్రైంకర్యం
- ఆఫీసర్ అత్యవసర సెలవు వెనుక మతలబేంది
- అట్టుడుకుతున్న కొత్తగూడెం
- భారీ ఎత్తున మామూళ్ళు చేతులు మారినట్లు ప్రచారం
- దమ్మపేట-అశ్వారావుపేటల్లోనూ పార్ట్‌రిజిస్ట్రేషన్లు
- ఆకాశమే హద్దుగా లంచాల దందా

2వ పేజీలో...

# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా



పాల్వంచ క్రైం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

- చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఫారెస్టు అధికారులు
- యధేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక మాఫియా

8లో...

## క్షేత్ర స్థాయి డేటా సేకరణలో.. పొరపాట్లు జరగొద్దు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై అధికారులకు అవగాహన ఉండాలి
- 20 లోగా దరఖాస్తుల డాటా సేకరణ పూర్తి చేయాలి
- మండల అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై శిక్షణ
- పాల్గొన్న కలెక్టర్



ఖమ్మం, డిసెంబర్ 7, ప్రభాతవార్త
ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని,

2లో..

అశ్రునివాళి
అనురాగం, ఆప్యాయత, మంచితనానికి మారుపేరుగా నిలిచిన మీ నిష్క్రమణం మాకు తీరని లోటు మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడు మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్రాత్మకు శాంతి చేకూరలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో...



కీ॥శే॥ గరికపాటి రాఘవయ్య గారు
మరణం : 28-11-2024

కుటుంబ సభ్యులు
సహచరిణి : గరికపాటి వెంకటరత్నమ్మ

కుమార్తెలు - అల్లుళ్లు :
చల్లా సత్యావతి - వెంకటరామారావు
బోయపాటి నాగశిరోమణి-అప్పారావు(లేటు)
మునగాల సంధ్యారాణి - వెంకటేశ్వరరావు

కుమారులు - కోడళ్లు :
గరికపాటి వెంకటరావు-అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయప్రసాద్-నాగమణి
మరియు మనుమలు, మనుమరాండ్రు

పెద్ద కర్మ : ది.08-12-2024 ఆదివారం
స్థలం : మా స్వగృహం సాయిబాబా టెంపుల్ రోడ్, కరుణగిరి ఎదురుగా, కేంద్రీయ విశ్వవిద్యాలయం దగ్గర, ఖమ్మం.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూకంపం

**(మొదటి పేజీ తరువాయి..)**

### కొత్తగూడెం-పాల్వంచ కేంద్రాల్లో భారీ దందా ?

ఈరెండు పట్టణాల పరిధిలో 1/70 అమలులో ఉన్న ప్రాంతాల్లోని నివేశన స్థలాలకు పెద్దఎత్తున యాజమాన్యహక్కులు మార్చి పారేసినట్లు తెలుస్తున్నది. నిజానికి అలా చేయకూడదు. ఎపి షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్ ఏక్ట్-1954(1/70 సవరణ) ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాగా నోటిఫై చేయబడిన చోట్ల గిరిజనేతరుల మధ్యన ఎట్టిపరిస్థితుల్లోనూ ఆస్థి హక్కుబదిలీని, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా దఖలుపరచరాదు. అది పూర్తి చట్టవిరుద్ధం. కానీ ఈ నిబంధనలన్నింటినీ చుట్టచుట్టి పక్కనపెట్టి అడ్డగోలుగా పనికానిచ్చేసినట్లు చెప్పుకుంటున్నారు. ఇదే కార్యాలయంలో చిరుద్యోగిగా గతంలో పనిచేసిన ఓ ప్రబుద్ధుడు ఈ కథకు స్క్రీన్ప్లేతో పాటు కథ,మాటలు,దర్శకత్వం..ఇలా అంతా తానై వ్యవహారం నడిపి "భారీ బడ్జెట్" సినిమాని నిర్మించినట్లు ప్రచారం జరుగుతున్నది. రిజిస్టర్ కాబడుతున్న ఆస్థులు ఏ ప్రాంతంలో ఉన్నాయెూ.,అవసలు రిజిస్ట్రేషన్కి అర్హత కలిగినవా కాదా అనే విషయాలను డాక్యుమెంట్లలో ఎక్కడా ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారట.

### లింకు డాక్యుమెంట్లు అవసరం లేదా సార్

వివాదాలు లేనటువంటి ఏదేని ఆస్థి సబ్రిజిస్ట్రార్ కారాలయంలో రిజిస్టర్ చేయాల్సి వచ్చిన సందర్భంలో విధిగా లింకు డాక్యుమెంట్ ప్రాధాన్యత ఉంటుందనే విషయం మనందరికీ తెలిసిందే. అది లేనప్పుడు ఆ లావాదేవీని "బోనాఫైడ్ ట్రాన్సెక్షన్గా" చూడరు. ఆస్థులు అమే ్మవారు లేదా కొన్నవారు ఇద్దరూ కూడా నిజాయితీతో మాత్రమే ఆ ప్రక్రియని పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో ఎక్కడ ఏ మోసం జరిగినా అమ్మినవారు "బోనాఫైడ్ సెల్లర్గాను" కొన్నవారు "బోనాఫైడ్ పర్ఛేజర్గాను" వర్గీకరింపబడరని "ఇండియన్ ప్రాపర్టీ ట్రాన్స్ ఫర్ ఏక్ట్-1882 లోని సెక్షన్-7" చెబుతున్నది. అదేవిధంగా ఇదే చట్టంలోని సెక్షన్-53 ప్రకారం అమ్మేవారికి సంపూర్ణ టైటిల్ లేనప్పుడు కొన్నవారికి హక్కులు బదలాయింపబడవు. అలాంటి రిజిస్టర్డ్ సేల్డీడ్ అనేది "వైడ్ ఎబిషియే" గా ప్రకటింపబడుతుంది. అంటే తొలినుంచీ ఈ డాక్యుమెంట్కి విలువఉండదని దానర్థం. ఇంతకీ ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే ట్రైబల్ ఏరియాలో రూల్స్ని తగలేసి, ప్రభుత్వాన్నీ సమాజాన్నీ మోసం చేసి ఏదో తాత్కాలిక ప్రయోజనాలకోసం ఇలా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసుకుంటే కొన్నవారికీ అమ్మినవారికీ ఇద్దరికీ ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఏదోరోజున లోపాలు వీధినపడక ఆగదు. అప్పుడు భారీ మూల్యం చెల్లించుకోవాలి. అదేవిధంగా ఇందుకు బాధ్యులైన అధికారులు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుంటారు. "సమత వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్" కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన బెంచ్మార్క్ జడ్జిమెంట్ని ఒక్కసారి వీళ్ళు చదివితే 1/70 సవరణలు అమలులో ఉన్న ప్రాంతాల్లో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలుస్తుంది.

### పెద్దమొత్తంలో లంచాలు చేతులుమారాయా

ఈ అక్రమాలకు లక్షల ధర పలికినట్లు చెప్పుకుంటున్నారు. రోజుకు 2 నుంచి 3 కారులోకి అందించారట. దాదాపు రెండు నెల్లకుపైగా దందా యదేచ్ఛగా సాగినట్లు తెలుస్తున్నది. లోగడ ఈబాపతు రిజిస్ట్రేషన్లకు మార్గం లభ్యం కాలేదు. చాలామంది పెద్దలు నానారకాలుగా ప్రయత్నాలు సాగించారు. ఓరోజైతే ఓ మాజీ మంత్రి కూడా నేరుగా రంగంలోకి దిగినా ఫలితం లేకపోయింది. ఎందరో సబ్రిజిస్ట్రార్లు ధైర్యం చేయలేక పోయారు. వాళ్ళముందు కూడా భారీ ఆఫర్లుపెట్టినా కొందరు కాస్త ఆశపడ్డప్పటికీ మనకెందుకొచ్చిందిలే అని జారుకున్నారు. అలాంటిది ఈరోజున ఇంతసాహసం చేశారంటే (ప్రచారం నిజమైతేకనుక) నిజంగా వీళ్ళకి "పరమవీరచక్ర" బిరుదు ఇవ్వాల్సిందే. ఐతే ఏదో ఒకటీ అరా అయితే బయటకు పొక్కదుగానీ, ఇంత ఆర్గనైజ్డ్గా తలుపులు తెరిచేస్తే పదిమందిలో పడదా. ఇంతచిన్న లాజిక్ ఎలా మిస్సయారో మరి. ప్రభాతవార్త దీనిపై లోతుగా అధ్యయనం చేయనున్నది. అసలిందులో ఏమేరకు అక్రమాలు జరిగాయి ? గడచిన మూడు మాసాలుగా ఆరెండు ప్రాంతాలతో పాటు మరికొన్ని ట్రైబల్ ఏరియాల్లో జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలేమిటి ? వాటి తాలూకూ లింకు డాక్యుమెంట్లను సమర్పించారా లేదా ? సమర్పించి ఉంటే ఫర్వాలేదు లేకపోతే కొన్నవారికి "టైటిల్" ఎలా సంక్రమిస్తుంది ? అనే ప్రశ్నలతో కూడిన సమాచారాన్ని సహ చట్టం ద్వారా కోరబోతున్నాం. అవి బయటకు వస్తేనే తప్ప ఖచ్చితమైన నిర్ధారణకు రాలేము. అప్పుడు గానీ అవినీతి జరిగిందని నేరుగా నిలదీయడానికి ఆస్కారం దొరుకుతుంది.

### సబ్రిజిస్ట్రార్ అత్యవసర శెలవు వెనుక కారణమేమి

కొత్తగూడెం సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో పరిస్థితులు ఏమీ బాగున్నట్లు లేవు. ఎవరూ సంతోషంగా కనిపించడంలేదు. వ్యవహారమేదో చేయిదాటిపోతే ఎలా ఉంటుందో ఇప్పుడలాటి వాతావరణం హాట్హాట్గా తయారయింది. సరిగ్గా ఈసందర్భంలో సబ్రిజిస్ట్రార్ శ్రీనివాస్ అత్యవసర శెలవుపై వెళ్ళడం అనేక అనుమానాలకు దారితీస్తున్నది. అసలిప్పట్లో తిరిగి సీట్లోకి రాకపోవచ్చని కూడా అంటున్నారు. రోజుకో ఇంచార్జితో ఇక్కడి కార్యాలయం గందరగోళంలో అతలాకుతలమవుతున్నదట. ఏదైనా ఇక్కడేదో జరిగిందనేది మాత్రం సుస్పష్టం.

## ఆధ్యాత్మిక అమోఘం... సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం..!

**-వేకువ జాము నుండే సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో మహిళా భక్తుల కోలాహలం**

**-భక్తులకు సేవలందించిన "మాగంటి" కుటుంబం**

**-శివనామ స్మరణంతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభి నక్షత్రం కన్య లగ్న ముందు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింతతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను



ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ సంప్రదాయ బద్ధంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకటరత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కల్యాణ మహోత్సవాన్ని తిలకించే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.

### -భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం...!

శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిస ప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

## క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్ధిదారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చాలన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో ఇట్టి ఫ్లెక్సీలు ప్రదర్శించాలన్నారు. ముందస్తుగా రోజువారి, వారం వారి షెడ్యూల్ రూపొందించి, విస్తృత ప్రచారం చేయాలని ప్రజల్లో షెడ్యూల్ చేరుకునేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకోవాలని, ఈ దిశగా లక్ష్య సాధనకు కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నెట్ వర్క్ బాగా ఉన్న సర్వీస్ ప్రొవైడర్ ను ఎంచుకొని, నెట్ వర్క్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్ష్యాలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన మండల అధికారులు, వెంటనే తమ తమ మండలాలకు చేరుకొని క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని, క్షేత్ర స్థాయి దరఖాస్తుల పరిశీలన శనివారం నుండే ప్రారంభం అవ్వాలని కలెక్టర్ తెలిపారు. శిక్షణ లో ఇడిఎం దుర్గాప్రసాద్, యాప్ ఇన్స్టలేషన్, యాప్ ఉపయోగ విధానం, లైవ్ ఉదాహరణ లతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, ఎల్. రాజేందర్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యబాధితురాలికి ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

**-కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద ఆదివాసీ మహిళ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుంది. ఆ గ్రామానికి చెందిన కొర్సా భద్రమ్మ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఆ కుటుంబం ఆమెను దక్కించుకోవాలనే తాపత్రయంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కాలేయ మార్పిడికి సుమారు రూ.40లక్షలు వ్యయం అవుతుందని డాక్టర్లు సూచించడంతో అంతస్థోమత లేక 15 రోజులకు ఒక పర్యాయం సుమారు 10 నుంచి 15వేల రూపాయలు వైద్య చికిత్సల కోసం ఖర్చు అవుతుందని, నిరుపేద కుటుంబానికి చెందిన కొర్సా భద్రమ్మ భర్త జోగయ్య మనోవేదయ్యకు గురవుతున్నాడు. విషయం తెలుసుకున్న బ్యూటిఫుల్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.2వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బీఎల్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల రవివర్మ మాట్లాడుతూ .. నిరుపేద కుటుంబానికి మానవత్వంతో దాతలు సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సహాయం చేసే దాతలు 9390918358 నెంబర్కు సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొర్సా నర్సింహారావు, శ్యామల ప్రమీల, శివ, వెంకటేష్, సుమన్, బాధిత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఏరియా జీఎం

<u>రుద్రంపూర్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:</u> కొత్తగూడెం ఏరియాలోని త్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన బస్సు షెల్టర్‌ను శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రారంభించారు. ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి, కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రామవరం, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే



వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధిగా కే.శేషశ్రీ, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహాన్, ఎం.వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరిముల్లా, ఎం. మురళి, వి.శ్రీనివాసరావు, అచ్యుతరామయ్య మరియు ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి లోని సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 4.84 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



<u>పెనుబల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త</u>

పెనుబల్లి మండలంలో శనివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రూ. 4.84 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శనివారం





మండల పరిధిలోని రామచంద్రారావు బంజర్, వీఎం. బంజర్, పెనుబల్లి, ఎడ్ల బంజర్, కుప్పెనకుంట్ల, చింతగూడెం, గణేష్‌పాడు, లంకాసాగర్ గ్రామాలలో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. పెనుబల్లి గ్రామంలో పల్లె దవఖానాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, తహశీల్దార్ ప్రతాప్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధ పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, చిన్న స్వామి, మిట్టపల్లి కిరణ్, గూడూరు మాధవరెడ్డి, బుక్కా కృష్ణవేణి, వంగా దామోదర్, కరీముల్లా, యడ్ల వెంకటేశ్వరరావు, దొంతు మాధవ, గోదా చెన్నారావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ వితరణ

<u>పెనుబల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త</u>



మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఈడ్పుగంటి శ్రీరాములు తన భార్య సామ్రాజ్యం జ్ఞాపకార్థం శనివారం రూ. లక్ష విలువ చేసే ఫ్రీజర్ బాక్స్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్యదర్శి కె. రామకృష్ణ, మాజీ ఎంపిటిసి కనగాల సురేష్‌బాబు, మాజీ ఉప సర్పంచ్ తీగల వెంకటేశ్వర్లు, బానోతు పంతులు, మాలోతు హాజీరాం, బానోతు భూమేశ్వరరావు, పంచాయితీ సిబ్బంది తదితరులు శ్రీరాములును అభినందించారు.

## పదోన్నతి పై వెళ్లిన ఏఈఓ లావణ్య కు ఘనంగా సన్మానం



<u>జూలూరుపాడు, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:</u> మండల పరిధిలోని కాకర్ల ఏఈఓ గా పనిచేస్తూ పదోన్నతి తో వెళ్లిన సిలివేరి లావణ్య కు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్తులు శనివారం రైతు వేదికలో శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఏఈఓ గా పని చేస్తూ టిఎస్ పి ఎస్ సి ద్వారా ఏవోగా పదోన్నతి పొంది చర్ల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన లావణ్య గత ఆరు సంవత్సరాలుగా కాకర్ల ఏఈఓ గా నిబద్ధత నిజాయితీతో పనిచేశారని రైతులకు ఆమె చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్ సహకార సంఘం అధ్యక్షులు చీమలపాటి భిక్షం మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ యదలపల్లి వీరభద్రం చావా వెంకట్ రామారావు ఏ ఈ ఓ లు గోపికృష్ణ విజయ భాను సరిత పంచాయతీ కార్యదర్శి నాని బాబు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్



<u>జూలూరుపాడు, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:</u> మండల పరిధిలోని జూలూరుపాడు కాకర్ల గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 17 వచ్చే విధంగా ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టి వ్యవసాయ శాఖ అధికారుల వద్ద టోకెన్ తీసుకొని పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మి మద్దతు ధర పొందాలన్నారు సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు సహకరించాలని సహకార సిబ్బందిని ఆదేశించారు ఆయన వెంట సహకార సంఘం అధ్యక్షులు చీమలపాటి భిక్షం తహసిల్దార్ స్వాతి బిందు కార్యదర్శి ఎన్ వి రెడ్డి సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు

## నేరాలు-దారుణాలు

### ఆటోను ఢీకొట్టిన కారు.. అక్కడికక్కడే వ్యక్తి మృతి

<u>కూసుమంచి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :</u>



ఆటోను కారు ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన కూసుమంచి మండల పరిధిలోని బైపాస్‌రోడ్డు ప్రాంతం గురువాయిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద చోటుచేసుకుంది. కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని నాయకన్‌గూడెంకు చెందిన సుందర్‌నాయక్ (35) తన భార్యతో కలిసి ఏపీ 20టీఏ2761 నంబర్‌గల తన సొంత ఆటోలో కూరగాయలు వేసుకుని ప్రతి సంతలో వ్యాపారం చేస్తుంటారు. రోజులాగే శనివారం కూడా రాజేశ్వరపురం సంతలో కూరగాయలు అమ్ముకునేందుకు ఆటోలో బయలు దేరారు. వారు సాయంత్రం మూడు గంటల సమయంలో గురవాయిగూడెం క్రాస్‌రోడ్డు సమీపంలోకి రాగానే నేషనల్ హైవే వద్దకు చేరుకోగానే టీజీ 28 4395నంబర్‌గల కారు అతివేగంగా వచ్చి సుందర్‌నాయక్ నడుపుతున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో సుందర్‌నాయక్ రోడ్డుపై పడిపోయి బలమైన గాయాలు అయి తీవ్ర రక్తస్రావం అయి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్యకు తీవ్రగాయాలయినట్టు ఆయన తెలిపారు. భార్య ఫిర్యాదుమేరకు కారు డ్రైవర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి దరఖాస్తుదారులు సర్వేకు సహకరించాలి



<u>కూసుమంచి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :</u> కూసుమంచి మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకున్నవారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్ ద్వారా సర్వే నిర్వహించేందుకు టీం వస్తుందని అందుకు సహకరించాలని కోరారు. శనివారం కూసుమంచి మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, తహసీల్దార్‌తో కలిసి ఆయన దరఖాస్తుదారుల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నీరజ, రఫీ, పంచాయతీ సిబ్బంది ప్రవీణ్, దరఖాస్తు దారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

<u>నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:</u> ఈ నెల 14వ తేదీన ఖమ్మం కోర్టు లోక్ అదాలత్ అవకాశం కల్పించిందని, వివిద కేసులలో ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ యాక్సిడెంట్స్, కొట్టుకున్న, చీటింగ్, పేకాట, వివాహం, భూమి తగాదాలు, దొంగతనం తదితర కేసులను పరిష్కరించేందుకు ఖమ్మం కోర్టు వెసులుబాటు కల్పించిందని ఆయన చెప్పారు. వివరాల కోసం వాది, ప్రతివాది ఇరువర్గాల వారు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను సంద్రించాలని ఆయన చెప్పారు.




## గిరిజనుల సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన తెగలకు సంబంధించి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేసి వారి యొక్క కళాకృతులు అమ్ముకొను చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి మ్యూజియంను అన్ని హంగులతో తయారు చేయడానికి జరుగుతున్న పనులు ఈనెల చివరికి పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం అభివృద్ధికి జరుగుతున్న పనులు, మట్టి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల ఆచార, వ్యవహారాలు సంస్కృతి ,సంప్రదాయాలు మరియు వారి యొక్క సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు తయారుచేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే యాత్రికులకు అందించడానికి నిర్మాణం చేపడుతున్న కుటీరాలు మరియు పిల్లలు సరదాగా ఆడుకోవడానికి క్రీడాస్థలం ఏర్పాట్ల



పనులు మరియు బోటింగ్ సౌకర్యం కొరకు పనులు తొందరగా పూర్తి చేయాలని అన్నారు. యాత్రికులు గిరిజనులకు సంబంధించిన వివిధ కళాకృతులతో సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా హాలు ఏర్పాటు చేయాలని, అలాగే బయటివారు మ్యూజియం వచ్చే జనాలకు వివిధ రకాల ఆహార పదార్థాలు అమ్ముకాలు జరుపుకోవడానికి వారికి సపరేటుగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మ్యూజియం వెనుక భాగాన వెదురు యొక్క ప్లాంటేషన్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. అలాగే గిరిజనుల యొక్క పాతకాలపు వేటాడే వస్తువులను మరియు ఆర్చరీ, ఇతర వస్తువులు చిన్నపిల్లలు ఆడుకోవడానికి అణువుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సులభంగా తెలిసే విధంగా మ్యూజియం ఎంట్రెన్స్ నుండి మ్యూజియం వరకు పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లు అమర్చాలని చూపరులకు కనువిందు కలిగేలా మ్యూజియంను అందంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి యాత్రికులకు అనుకూలంగా ఉండేలా గిరిజన వంటకాలు తయారు చేసే మట్టితో కట్టే వంట ఇల్లు, ప్లాంటేషన్ ఏర్పాట్లు, కూర్చోవడానికి కుర్చీలు, సోఫాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల ఏర్పాట్ల పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, మట్టి, వెదురుతో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసే డిజైనర్లు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల డంప్‌ను స్వాధీనం చేసుకున్న డీఆర్‌జీ,బీఎస్ఎఫ్ బలగాలు

*చర్ల, ప్రభాతవార్త :*



ఛత్తీస్‌రాష్ట్రం నారాయణపూర్ పోలీసులు నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ సమయంలో నక్సలైట్ డంప్‌లో వంట గ్యాస్ సిలిండర్, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్, ఫోల్డబుల్ చైర్, వెపన్ మేకింగ్ మెషిన్ మరియు ఇతర సామగ్రిని కనుగొన్నారు. స్వాధీనం చేసుకున్న భారీ మొత్తంలో నక్సలైట్ల డంప్ సామాగ్రిని భద్రతా దళాలు అక్కడికక్కడే సురక్షితంగా ధ్వంసం చేశాయి. నారాయణపూర్ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సంయుక్తంగా సోన్‌పూర్‌కోహ్కమెటా ప్రాంతంలోని వాలా, కొంగే, కందుల్‌పాడ్, పంగుర్ మరియు పరిసర ప్రాంతాలలో మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం అందుకున్న డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ ఉమ్మడి పార్టీ 02.12.2024 న బయలుదేరింది. 03.12.2024న వాలాపంగూర్ గ్రామ అడవిలో సెర్చ్ పెట్రోలింగ్‌లో భద్రతా దళాలు ఎల్‌పిజి సిలిండర్, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్, ఫోల్డబుల్ చైర్, డిటోనేటర్, నక్సలైట్ యూనిఫాం, పిత్తు బ్యాంగ్, సోలార్ ప్లేట్, ఆయుధ తయారీ యంత్రం, పెద్ద పెట్టెలను కనుగొన్నారు ఆయిల్ టిన్, సబ్బు మరియు పెద్ద మొత్తంలో నక్సలైట్ సాహిత్యంతో పాటు ఇతర నక్సలైట్ రోజువారీ ఉపయోగకరమైన పదార్థాలు ఈ పద్ధతిలో కనగొనబడ్డట్లు బలగాలు తెలిపాయి. స్వాధీనం చేసుకున్న నక్సలైట్ మెటీరియల్స్: వంట గ్యాస్ సిలిండర్, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్, ఫోల్డబుల్ చైర్, డిటోనేటర్, నక్సలైట్ యూనిఫాం, పిత్తు బ్యాంగ్, సోలార్ ప్లేట్, ఆయుధ తయారీ యంత్రం, పెద్ద పెట్టె, ఆయిల్ టిన్, సబ్బు, ఇతర నక్సలైట్ల రోజువారీ ఉపయోగకరమైన వస్తువులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. అక్కడికక్కడే విధ్వంసం చర్యలు చేపట్టినట్లు డీఆర్జీ, బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి
# అనువైన పంట పొలాలను గుర్తించాలి

**-టెలీకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రెటరీ డి.ఎస్ లోకేష్ కుమార్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

పీఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజన పంట పొలాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రెటరీ డి.ఎస్ లోకేష్ కుమార్ అన్నారు. శనివారం నాడు హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ తో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో సబ్ స్టేషన్ల దగ్గరగా ఉన్న గిరిజన భూములలో మెగావాటి విద్యుత్ ప్లాంటుకు ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90 బ్యాంకు రుణం



లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడవచ్చని అందుకు సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాలలో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సభ్యులకు సొంత పొలాలు ఉండాలని ఫారెస్ట్ వివాదాలు ఉన్న పొలాల జోలికి వెళ్లొద్దని, అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఈ మెగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యమని దీని వలన ఫారెస్ట్ వారి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు భూములకు సంబంధించి కనీసం 1000 ఎకరాలైన సేకరించి మెగా సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి గిరిజన రైతులకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు. అనంతరం పిఓ బి. రాహుల్ మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఐదు ఎకరాలు ఇచ్చిన గిరిజన రైతులను వైల్డ్ లైఫ్ ఉన్న దగ్గర భూములను అలాగే ఎస్ హెచ్ జి గ్రూపులో ఉన్న మహిళలను గుర్తిస్తామని, నీటి సౌకర్యం సరిగా లేక పంటలు పండని భూములు, బీడు భూములు గుర్తించి వారంలో నివేదికలు సమర్పిస్తామని ఆయన సెక్రెటరీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

**-ఆటో కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ నాయకుల మద్దతు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళలకు ఉచిత బస్సు సర్వీసు సౌకర్యం వలన ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కనితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డి.జానిపాషాలు డిమాండ్ చేశారు. శనివారం ఆటో కార్మికులు తూరుబాక వద్ద చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆటో కార్మికులు నెల కిస్తీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫైనాన్స్ కంపెనీల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పాలక కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఆర్థిక చేయూత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాస్, వాగే కృష్ణ, జిలకర్ర గంగరాజు, ఆటో యూనియన్ నాయకులు కొమురం లింగరాజు, అజీమ్, దేగల చంటి, రమేష్, మట్టా జోగయ్య, కొల్లు శ్రీనివాస్‌గౌడ్, నాగేశ్వరరావు, పసుపులేటి రవి, తదితరులు పాల్గొన్నారు.



# ఆటో జేపీసీ బంద్ విజయవంతం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటో జేపీసీ బంద్ పిలుపుమేరకు భద్రాచలం ఆటో జేపీసీ ఆధ్వర్యంలో 18 అడ్డాల నాయకులు కార్మికులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారని భద్రాచలం ఆటో యూనియన్ జేపీసీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భ ంగా నాయకులు మాట్లాడుతూ .. బంద్ పిలుపుమేరకు వచ్చిన ఆటో కార్మికుల అందరికీ భద్రాచలం ఆటో జేపీసీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. బంద్ విషయంలో కొన్ని అసత్య కరమైన వీడియోలు వచ్చిన వాటన్నిటిని లెక్కచేయకుండా బంద్‌ని ప్రశాంతంగా నిర్వహించిన భద్రాచలం ఆటో జేపీసీ 18 ఆటో యూనియన్ వారికి భద్రాచలం ఆటో కార్మికుల అందరం కూడా సంపూర్ణ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు.



## 100 డేస్ టీబీ క్యాంపెయిన్‌ను ప్రారంభం - జెండాఊపి ప్రారంబించిన కలెక్టర్



కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: వంద రోజుల టీబీ క్యాంపెయిన్ (నిక్షయ సివిర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం జెండా ఊపి నిక్షయ వాహనాలను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలో 347 జిల్లాల్లో జరుగుతున్నటువంటి వంద రోజుల టీబీ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లెవల్‌లో క్షయ వ్యాధి అనుమానిత కేసుల్ని పరీక్షించడం, ప్రజలలో క్షయ వ్యాధిపై ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేయడం, క్షయ వ్యాధిపై విస్తృత ప్రచారం చేసి క్ష వ్యాధి రహిత దేశంగా అందరూ కృషి చేసి జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపిఆరు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయి కల్యాణ్, ఇబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల హామీతో దీక్ష విరమణ



జూలూరుపాడు, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు ఆక్రమణకు గురయ్యాయని తక్షణమే ఆక్రమణకు గురైన చెరువులను గుర్తించి హద్దులు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా తాసిల్దార్ కార్యాలయం ముందు శాంతియుతంగా దీక్ష చేస్తున్న నాయకులు శనివారం ఇరిగేషన్ శాఖ అధికారుల హామీతో దీక్ష విరమించారు దీక్ష చేపట్టారని సమాచారం మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏడి బాబురావు కిషోర్లు దీక్షా శిబిరానికి వచ్చి సర్వే చేసి హద్దులు నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు దీక్షా కార్యక్రమాల్లో పాల్గొన్న గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భాను దుర్గాప్రసాద్ నాయక్ మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు వీరస్వామి భోజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు లు మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామన్నారు

## మొక్కలు నాటిన విద్యార్థులు...




రుద్రంపూర్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మండలంలోని దంబాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఆరో తరగతి ఇంగ్లీష్ పాఠ్యాంశములో చెట్టు నాటండి అనే పాఠం ఆధారంగా శనివారం స్కూల్ ఆవరణలో పిల్లలు తీసుకువచ్చిన వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ఒక మొక్కను నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మాతృభూమిపై ఆరోగ్యకరమైన మనుగడ కోసం మన రోజువారీ జీవితంలో మొక్కల ప్రాముఖ్యత గురించి పాఠశాల ఆవరణలో, చుట్టుపక్క ల ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటాలి అనే నినాదంతో ఒక మొక్కను నాటడం ద్వారా "ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్" విద్యార్థులు తమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంలో ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ లీడర్లు చాణక్య అభినయ, స్వేచ్ఛ పరిమళ ఎకో క్లబ్ సెక్రటరీ శివశ్రుతి , అసిస్టెంట్ సెక్రటరీ ఇవాన్ ప్రఖ్యాత్ , ఆరో తరగతి విద్యార్థిని విద్యార్థులు , టీచర్లు నాగమణి , శోభా , ఉమామహేశ్వరి, నీరజా, రూప, ఎ.రోస్లిన్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను (యు ఆర్ ఎస్) సందర్శించిన కలెక్టర్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోనిపాత కొత్తగూడెం మండల రిసోర్స్ కేంద్రం కొత్తగూడెం ఆవరణలో నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ గారు నేడు సందర్శించారు.



గతంలో సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఆ మేరకు నేడు సోలార్ హీటర్లను నేడు ప్రారంభించి, వాటి పనితీరును పరిశీలించారు. తరగతి గదిలో బోధనను పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని నిర్వాహకులను కోరారు. కలెక్టర్ గారి వెంట మండల విద్యాశాఖ అధికారి ప్రభు దయాల్, అకాడమిక్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్‌లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఏఈ శివలాల్,సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బెండలపాడు లోని వెదురు వస్తువుల తయారీ కేంద్రం సందర్శించిన జీఎం



చండ్రుగొండ ప్రభాతవార్త: చండ్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని వెదురు వస్తువు తయారీ కేంద్రాన్ని శనివారం జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య సందర్శించారు ఈ సందర్భంగా వెదురు వస్తువుల తయారీలో జరుగుతున్న పనులను ఆయన నిర్వాహకులు ను అడిగి తెలుసుకున్నారు పరిశ్రమల అభివృద్ధి పరంగా ఆయన పలు సలహాలు సూచనలు ఇచ్చారు వ్యాపార విస్తరణ పై సభ్యులకు తగిన శిక్షణ ఎంతో అవసరమన్నారు పక్కన ఉన్న వెదురు మొక్కల నర్సరీని ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఐపిఓ పృధ్వి బొర్రా సురేష్ మల్లం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్లాంటేషన్ను పరిశీలించిన ఎఫ్ డీఓ



చండ్రుగొండ అటవీశాఖ రేంజ్ పరిధిలోని మద్దుకూరు సెక్షన్ లోని ప్లాంటేషన్లోనే కంపర్టెంట్లో 95లో ప్లాంటేషన్ పనులను శనివారం కొత్తగూడెం ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు పరిశీలించారు . 15 హెక్టార్ల మారుజాతి ప్లాంటేషన్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో నిప్పు పెట్టరాదని దానివల్ల జరిగే నష్టాన్ని గురించి సిబ్బందికి తెలిపారు అక్రమంగా పోడు నరకరాదని అన్నారు అడవులను సమర్ధించవలసిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు అడవులను నిప్పు పెట్టకుండా అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్య వంతం చేయాలన్నారు ఆయనతోపాటు సెక్షన్ అధికారులు అమరేందర్ సింగ్ రామకృష్ణ బీట్ అధికారి భాస్కర్ బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రైతు సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి

చండ్రుగొండ ప్రభాతవార్త

నాలుగు రోజుల క్రితం రావికంపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు ఇమ్మడి శ్రీనివాస్ మిర్చి తోటలో కొంతమంది ఈర్ష, స్వభావంతో కలుపు మందు కలపడం వలన సుమారుగా మూడు ఎకరాల మిర్చి పంట పూర్తిగా ఎండిపోయిందని దీంతో ఆ రైతుకు సుమారు రూ పది లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల రైతు సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేసారు. శనివారం నష్టపోయిన మిర్చి పంటను రైతు సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే ఇలాంటి దృశ్చర్యకు పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇదే నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఆ రైతు కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే ఎమ్మెల్యే ద్వారా మంత్రులను కలిసి తగు న్యాయం జరిగేలా చూస్తానని కౌలు రైతుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సహకార సంఘం సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు మేడా మోహన్ రావు, రైతులు, నాయకులు, గాలం రవి, ఇనుముల స్వామి, ఇమ్మడి జగన్, రామారావు, జవ్వాజి నరసింహారావు, కుంచపు కన్నయ్య మల్లెం వెంకటేశ్వర్లు, కుశల నరేష్, బుక్య రంగా, పెండ్యాల సైదులు, మద్దిరాల చినపిచ్చయ్య, మెంతుల ముత్తయ్య, రామకృష్ణ, వేముల ప్రసాద్, తదితర రైతులు పాల్గొన్నారు.

# వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో మనదే విజయం




*రుద్రంపూర్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:* ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టఈయూసీ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యుసి నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డి, గవర్నింగ్ బాడీ సభ్యులు సత్యజీత్ రెడ్డిలు మాట్లాడుతూ... ఐఎన్‌టీయూసీని కష్ట కాలంలో వదిలేసి అధికారం కోసం వెళ్లిన వాళ్లు మళ్లీ యూనియన్ లో చేరడానికి ప్రయత్నిస్తున్నారని వారిని రానివ్వద్దు అని. అలాగే గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన సమయంలో కొందరి ఇంటి పార్టీ ప్రతినిధుల కోవర్ట్ పనుల వల్ల కొన్ని ఓట్ల తేడాతో ఓటిపోయామని. వచ్చే ఎన్నికల్లో 11 గాను 11 గెలిచేలా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయత్వంలో ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టామని అన్నారు. ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘంగా అయినా తర్వాత అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం తో సమన్వయం చేసుకుని అనేక హక్కులు సాధించమని. ముఖ్యంగా నూతన ఉద్యోగ కల్పన , నూతన బొగ్గు గనుల ప్రారంభం, డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35 నుండి 40 పెంచమని. నైని బొగ్గు గని ప్రారంభించమని. అంతే కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5000 లాభాల బోనస్ ఇచ్చామని. అంతే కాకుండా త్వరలోనే కార్మికుల సొంత ఇంటి కల అమలు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి సి నుండి సెంట్రల్ కౌన్సిల్ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండి రజాక్, రావి నాగేశ్వరరావు, బూటిక రాజేశ్వరరావు, జీదుల, రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య కోటి, బాలకృష్ణ, అన్ని ఏరియాలో సెంట్రల్ కౌన్సిల్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు,




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు



*చంద్రుగొండ ప్రభాతవార్త*

గామస్థాయిలో ఉన్న యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అన్నారు. శనివారం చంద్రుగొండ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో గ్రామస్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభ మయ్యాయి. చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో నిర్వహించిన పోటీలను మండల ప్రత్యేక అధికారి సంజీవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్పు కైవసం చేసుకునేందుకు పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజులపాటు గ్రామస్థాయిలో నిర్వహించి అక్కడ గెలుపొందిన క్రీడాకారులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి. మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా కమిటీకి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అండర్ 14 విభాగంలో అథ్లెటిక్స్, అండర్ 19 విభాగంలో వాలీబాల్, 20 ఏళ్ళు పైబడిన వారికి కోకో, కబడ్డీ, పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లతా, ఫిజికల్ డైరెక్టర్ సృజన, ఆరీఫ్, ఎంపీడీవో కార్యాలయం సూపరిటెంట్ శాస్త్రి, కార్యదర్శి రాజేందర్, పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఏడవ తేదీలోపు జీతాలు, జీతం చిట్టీలు ఇవ్వాలి



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు 7వ తేదీలోపు లోపు వేతనాలు చెల్లించాలని, జీతం చిట్టీలు ప్రతి నెల ఇవ్వాలని కోరుతూ సింగరేణి సెక్యూరిటీ జనరల్ మేనేజర్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సి కేస్ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు మాట్లాడుతూ... సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 7వతేదీలోపు జీతాలు చెల్లించాలని, జీతం చిట్టీలు ఇవ్వాలని సింగరేణి జనరల్మేనేజర్ (పర్సనల్) ఆదేశాలు ఇప్పటికే ఇచ్చిఉన్నారనీ అన్నారు. కానీ ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎస్ అండ్ పీసీ విభాగంలో పూర్తి స్థాయిలో అమలు కావడంలేదన్నారు. 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించడంలేదనీ,. జీతం చిట్టీలు ఇవ్వడంలేదనీ, 8 ఏరియాలలో 11 మంది కాంట్రాక్టర్లు 7 వతేదీలోపు వేతనాలు చెల్లించలేదనీ తెలిపారు. 4 ఏరియాలలో మాత్రమె 7వ తేదీలోపు వేతనాలు చెల్లించారని అన్నారు. ఈ జాప్యం పై ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని అన్ని ఏరియాలలో నవంబర్ నెల వేతనాలను డిశంబర్ 7 వతేదీలోపు చెల్లించేంచేలా, జీతంబిట్టీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న , భూక్య రమేష్ పాల్గొన్నారు.

## వంట కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులకు రావాల్సి న పెండింగ్ బిల్స్ తక్షణం చెల్లించాలి అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెన్నపల్లి విజయలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ఉమ్మడి కొత్తగూడెం మండల మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభలో ఆమె మాట్లాడుతూ... నెల జీతం 3 వేలు తో పొద్దున్న వచ్చి సాయంత్రం వరకు విద్యార్థులకు వంట చేసి వడ్డిస్తున్న కార్మికులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వక పోవటం వలన కుటుంబ పోషణ లో ఇబ్బందులు పాలు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ లో భాగంగా నెల గౌరవ వేతనం 10 వేలు ఇస్తాం అన్న అమీ అమలు చెయ్యాలి అని అన్నారు. రానున్న అసంబ్లీ సందర్భంగా చలో అసంబ్లీ పెట్టి వంట కార్మికుల ఆకలి కేకలు సీఎం కు వివరిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు ప్రభావతి ,మంగ .లక్ష్మి, నర్సమ్మ . రమ తదితరులు పాల్గొన్నారు ,

## రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఆర్డీవో మధు



*చంద్రుగొండ ప్రభాత వార్త*

మండల పరిధిలోని తుంగారం గ్రామపంచాయతీ జర్పుల తండా గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి పనులను కొత్తగూడెం ఆర్డిఓ మధు పరిశీలించారు. కొంతకాలంగా గ్రామానికి చెందిన కొంతమంది ఇంటి నిర్వాసితులు బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇల్లు కోల్పోతున్నామని. తమకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం సరిపోదని పనులను అడ్డుకోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. మరల ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పనులు మరల పునః ప్రారంభమయ్యాయి. శనివారం ఆర్డిఓ బ్రిడ్జి పనులను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. నష్టపరిహారం విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్ లైన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తప్పులు తడాఖా లేకుండా సమగ్ర సర్వేను ఆన్ లైన్ లో పగడ్బందీగా పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్.కె అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ , హైదరాబాద్ ఆదేశాను ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెంలో ఖాళీగ ఉన్న స్టెనో, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు సింగరేణి ఉమెన్స్ కాలేజీ, కొత్తగూడెంలో ఆదివారం నాడు రాత పరీక్షను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయబడినట్లు తెలిపారు.పరీక్షను సవ్యంగా నిర్వహించేందుకు చైర్మన్ మరియు న్యాయ అధికార సంస్థ కార్యదర్శి బి.రామారావు స్వయంగా పరీక్షా కేంద్రమును శనివారం పర్యవేక్షించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షుడిగా యాకూబ్


*చంద్రుగొండ ప్రభాతవార్త*



చ్తంద్రగొండ నుంచి కొత్తగూడెం వెళ్లే ప్యాసింజర్ ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షుడిగా షేక్ యాకూబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో నూతన కమిటీని జిల్లా సహాయక కార్యదర్శి షాకీర్, ఆ సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకూబ్ పాషా, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ యాకుబ్ పాషా, క్యాషియర్ గా షేక్ చోటు, ప్రధాన కార్యదర్శిగా కె నాగరాజు సహాయ కార్యదర్శులుగా జి లక్ష్మీనారాయణ, ఖలీల్, గౌరవ అధ్యక్షులుగా జి రాధాకృష్ణ, అడ్డ ఆర్గనైజర్స్ గా బి విజయ్, షేక్ ఆశిక్, ఎన్నికయ్యారు.

## ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా: ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*



ఈ నెల తొమ్మిది నుంచి జరబబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ 2 లక్షల లోపు రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను వాయిదా తీర్మానం ప్రవేశపెట్టు ప్రశ్నించనున్నట్లు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి, జాతీయ, అంతర్జాతీయంగా పేరొందాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీలను మండలంలోని పంచాయతీ స్థాయి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నది. శనివారం క్రీడా పోటీలను రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... క్రీడాకారులు గ్రామస్థాయి నుండి దేశస్థాయిలో ఆడటానికి నైపుణ్యం పొందాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి తగు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటున్నారని కొత్వాల అన్నారు. వాలీబాల్ పోటీ ప్రారంభించిన కొత్వా ల వాలీబాల్ ని కొట్టి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి వి పరంధామరెడ్డి, తహసీల్దార్ బి వివేక్, ఎంపీడీవో నారాయణ, ఎంఈవో శ్రీరామ్మూర్తి, ఏపీవో రంగా, రాంబాబు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మెలిగే మహేష్, పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ్ర వెంకటేశ్వర్లు, బండి నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, పాకలపాటి రోశయ్యచౌదరీ, పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కుటుంబాలను పరామర్శించిన జలగం



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు పాల్వంచలో పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచలో వివిధ కారణాల చేత మరణించిన జలగం ముఖ్య అనుచరులు తెలంగాణ ఉద్యమకారులు అయిన ముద్దంగుల శ్రీనివాస్, పొదిలి సూరిబాబు, ఎడెల్లి శ్రీనివాస్, సయ్యద్ జకీఉల్లాహ్ ల కుటుంబాలను మరియు పర్యటన మార్గంలో అనుకోకుండా కనిపించిన తన అనుచరుడు ఆరిఫ్ లను పరామర్శించారు. వారి మరణం తనకు తీరని లోటని, అన్ని సందర్భాల్లో వెన్నుదన్నుగా ఉన్న ఉద్యమకారులైనటువంటి తన అనుచరులను కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఏ అవసరమున్న తనను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలగం ముఖ్య అనుచరులు టి.యు.ఎఫ్. యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్, టి.యు.ఎఫ్. జిల్లా అధ్యక్షులు మంజూర్ అలి, స్వేరో జిల్లా అధ్యక్షులు కేసరి రవీందర్, టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, శ్రీపాదస్ సత్యనారాయణ, చెన్నమల్లు, బొల్లం భాస్కర్, సయ్యద్ యాకూబ్ అలి, సూరత్ మురళి, సయ్యద్ సమీ, అప్పలనాయుడు, గుగులోత్ దుర్గాప్రసాద్, కల్లోజి నాగరాజు, సురేష్ నాయక్, మురళీకృష్ణ, మోలాలి, రాజ్ కుమార్, కొండపల్లి సీతారామయ్య, హసీబ్, సంపత్ కుమార్, బిల్లా సృజిత్, వీరభద్రం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ స్దాయిలో సీఎం కప్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. జ్యోతి, పీఈటీ వీరభద్రం, పంచాయితీ కార్యదర్శి శంకర్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి రికార్డు కార్యక్రమానికి మల్లు నందికి ఆహ్వానం



**ముదిగొండ ప్రభాతవార్త:**

భక్త రామదాసు కళాక్షేత్రంలో డిసెంబర్ 29న ప్రపంచస్థాయి రికార్డు కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ను ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన ప్రముఖ భక్తి గీత గాయకులు నాగసాయి, పేరం నవీన్, శనివారం రోజున ఆహ్వానించడం జరిగింది. అఖండ భజన భక్తి గీతాలు మరియు జనవరి 5 జయహో జానపదం అను ఇంటర్నేషనల్ కార్యక్రమాలను ఉదయం నుండి సాయంత్రం వరకు 12 గంటల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . సుదీర్ఘంగా12 గంటల పాటుసాగే ఈ కార్యక్రమంలో తెలుగు , జీనియస్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇలా మూడు ఇంటర్నేషనల్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ ఖ్యాతి ప్రపంచానికి తెలియజేసే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు. నాగ సాయి, పేరం నవీన్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చట్టుగోపి లను అభినందించారు .

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల సర్వేలో గ్రామపంచాయితీ కార్యదర్శులే కీలకం

**- ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి**



**తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల సర్వేలో గ్రామపంచాయితీ కార్యదర్శులే కీలకం అని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 13,829 మంది లబ్దిదారుల జాబితా వచ్చిందని, వారికి సంబంధించి సర్వేలో లబ్దిదారుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గృహం మంజూరైన లబ్దిదారులకు నాలుగు దఫాలుగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 20 కెల్లా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావుతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన మాజీ సర్పంచ్ లూసి

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్లలో సీఎం కప్ పోటీలను శనివారం నిర్వహించారు. కబడ్డి, ఖోఖో, వాలీబాల్ పోటీలను మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ప్రారంభించారు. క్రీడల పట్ల క్రీడాకారులు సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని కోరారు. నైపుణ్యంను ప్రదర్శించి క్రీడా రంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, ముచ్చర్ల, బాసిత్ నగర్, సాతానిగూడెం, జాస్తిపల్లి గ్రామ పంచాయితీలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## స్వామివారికి సర్వాంగాభిషేకాలు





**ఎర్రుపాలెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ స్వామివారిని పల్లకిలో గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె. విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేడు పోటు ప్రసాద్ సంస్మరణ స భ

**బోనకల్. ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పలు విద్యార్థి, యువజన, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆకస్మిక మరణం పొందిన పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఈనెల ఎనిమిదిన ఆదివారం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు నేడొక ప్రకటనలో తెలిపారు. రోటరీనగర్ లోని పాత మమత మెడికల్ కళాశాల (ఎస్ఆర్ కళాశాల)లోని పువ్వాడ ఆడి టోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సంస్మరణ సభలో ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్య దర్శి, ఏఐఎస్ఎఫ్ మాజీ నేత అమర్జిత్ కౌర్ ముఖ్య అతిథిగా పాల్గొం టున్నారని ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు కె.రామకృష్ణ (ఏపి సిపిఐ కార్యదర్శి), చాడ వెంకటరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు పాల్గొంటారన్నారు. ఈ సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఎంఎల్సి తాతా మధు, సిపిఐ (ఎంఎల్) ఎన్డి రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మోలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వివిధ పార్టీల నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొంటారని ఆనందరావు తెలిపారు.

## సిపిఎం డివిజన్ కార్యదర్శిగా మడుపల్లి

**మధిర ప్రభాతవార్త**

మధిర డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శిగా మడపల్లి గోపాలరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మల్లారం గ్రామంలో జరిగిన పార్టీ డివిజన్ మహాసభలో ఈయనను ఎన్నుకున్నారు. గత విద్యార్థి ఉద్యమం నుండి యువజన సంఘం లో, ఎర్రుపాలెం మండల కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసిన ఈయనకు డివిజన్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. మడపల్లి గోపాలరావు ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల ఉద్యమం నిర్వహించడంలో పార్టీని ముందుకు నడిపించడంలో శక్తి వంచన లేకుండా పని చేస్తానని పార్టీ శ్రేణులకు గోపాలరావు తెలిపారు.

# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా...

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఫారెస్టు అధికారులు**

**- యధేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక మాఫియా**

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వాగు నుండి రంగాపురం, నాగారం, పరిసర గ్రామాల నుండి మొదలుకొని, పాల్వంచ పట్టణంలోని మొర్రేడు వాగు నుండి కుంటినాగులగూడెం, పేటచెరువు, జగ్గుతండా, ఎర్రగుంట ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా కుంటినాగులగూడెం ప్రాంతంలో జాతీయ రహదారి పక్కనే భారీగా ఇసుక నిల్వలు చేసుకొని టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఓ కారులో ఇసుక వ్యాపారులు సంచరిస్తూ.. ఇసుక వాహనాలను ఆపిన అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. స్థానిక అధికారుల అండదండలతోనే భారీగా ఇసుక నిల్వలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో ఇసుక నిల్వలు ఉన్నా ... రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు ఇటువైపు చూడకపోవటంతో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నెంబరు ప్లేటు లేని వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోజుకు పదుల సంఖ్యలో ఇసుక వాహనాలు వెళ్తున్నాయి. ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఎక్కువగా మైనర్లే నడుపుతున్నారు. ఇసుక వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న పట్టించుకునే నాథుడేలేడని ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని, అధికారులు స్పందించి భారీ ఇసుక నిల్వలను, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



**- చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఫారెస్టు అధికారులు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా వాళ్ల ఇష్టారాజ్యం అయిపోయింది... పాల్వంచ నడిబొడ్డులో అక్రమ ఇసుక రవాణా చేస్తుండటమే కాకుండా అడిగిన వారిపై రిటర్న్ కేసులు పెడతామని మీడియాను సైతం బెదిరిస్తున్నారు. ప్రజల పక్షాన మాట్లాడే మీడియా నీ సైతం డబ్బులు అడిగావని నేనే రిటర్న్ కంప్లైంట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎవరి అండ చూసుకొని వాళ్ళు ఇసుక మాఫియాకు పాల్పడుతున్నాంరు.? పాల్వంచ నడిబొడ్డులో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కళ్ళు మూసుకొని డ్యూటీ చేస్తున్నారా.? తప్పుని తప్పు అని ప్రశ్నించినందుకే రిటర్న్ కేసుల అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పోషించేదెవరు.? వాళ్లకి ఈ ధైర్యం ఎక్కడిది ప్రజల పక్షాన నిలిచిన వారిపైన కూడా బెదిరింపులా...? ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుకను అరికట్టాలి ఎక్కడో ఒకరు తప్పు చేశారని చెప్పి ఆ తప్పును చూపించి మీడియాను బెదిరించటం సరికాదు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని.. ఈ ఇసుక మాఫియా పైన తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నారు...








## అండర్ 14 జిల్లా క్రికిఎట్ జట్టు ఎంపికలు

**- కొత్తగూడెం నుంచి ముగ్గురు క్రీడాకారులకు స్థానం**

**- ప్రతిభ కనపర్చిన సాయిసాకేత్, తనిష్క్, జైగణేష్‌లు**

*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు శనివారం ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జరిగింది. క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చేకూరి వెంకట్, కో ఆర్డినేటర్ ఎండీ మసూద్‌ల ఆధ్వర్యంలో ఈ ఎంపికలను నిర్వహించారు. అయితే ఎంపికలకు హాజరైన క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అందరికన్నా ఎక్కువ ప్రతిభ కనపర్చిన వారికి మాత్రమే జిల్లా జట్టులో స్థానం కల్పించారు. వారిని మాత్రమే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్



ఆధ్వర్యంలో జరిగే నాకౌట్ టోర్నీకి పంపించనున్నారు. ఇందులో భాగంగా జరిగిన ఎంపికల్లో కొత్తగూడెం క్రీడాకారులు ప్రతిభ కనపర్చారు. తమ సత్తాను చాటుకున్నారు. కొత్తగూడెంకు చెందిన సాయి సాకేత్, తనిష్క్, జై గణేష్‌లు అందరి కన్నా ఎక్కువ ప్రతిభ కనపర్చడంతో కొత్తగూడెం జిల్లా నుంచి ఈ ముగ్గురికి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరిని కోచ్‌తో పాటు జిల్లా సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.,

## శ్రీమద్భగవద్గీత దారణ పోటీల్లో మేటి త్రివేణి విద్యార్థులు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా మాస్టర్ ఈకే విద్యాలయం వేదికగా శ్రీమద్భగవద్గీతా ధారణ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనపర్చి సీనియర్ విభాగంలో త్రివేణి విద్యార్థి చిరాగ్ త్రిపాఠి మొదటి బహుమతి, తేజోమయి శ్రీనిజ హాసిని ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అదే విధంగా జూనియర్ విభాగంలో కన్సోలేషన్ బహుమతిని యశ్వీ త్రిపాఠి ఇసాధించారు., పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, కృష్ణలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ

**-భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావును విమర్శిస్తే సహించేది లేదు**

**-భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంకా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా శనివారం ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు



అమలు చేయడంలో ముందు వరుసలో ఉన్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు పరచని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత కరెంటు తదితర పథకాలు అమలు చేసిందని వారు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుపై విమర్శలు చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం డివిజన్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకుని వచ్చారో డివిజన్ ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను వారు ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారని, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి నేటి వరకు అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్నాడని వారు గుర్తు చేశారు. రాబోయే మూడు నెలల కాలం రాష్ట్రంలో సంక్షేమ పథకాల జాతర జరుగుతుందని, సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మట్టా శివాజీ, చందు, శ్రీధర్, కెల్లా శేఖర్, దర్శి సాంబశివరావు, సోడి చంటిబాబు, గడ్డం బాలాజీ, బత్తుల శోభన్, లంకా ప్రసాద్, మద్ది శ్రీను, శివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్స వేడుకలు

**-కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం**

*సారపాక, ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామం లో రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ వేడుకల సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసి 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అందజేశారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.6.77 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే... మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజల నెత్తిపై భారం మోసిందని దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుందని రానున్న పంచాయితీ ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ విజయ శంఖం మోగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహీద్, ఎంపీడీవో జమలారెడ్డి, తదితర ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..

**సారధినగర్ మామిళ్ళగూడెం రూ।౧౯౦ లక్షల రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి**

**వెలుగుమట్ల పార్కును.. సందర్శన కేంద్రంగా మార్చాలి**

**ఖమ్మం ఖిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి**

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 7 ప్రభాత వార్త

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునీకీకరించిన సారధినగర్ మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు. పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదేరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతేఇబ్బందులుఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాలని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్రణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందనిఅన్నారు. ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పరచుకొని, పట్టణాల అభివృద్ధి చేయాలని, రోడ్లు, వీధి వ్యాపారులు, వసతులు, గ్రీన్ స్పెస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పట్టణంలో ప్రతి సౌకర్యం అద్భుతంగా అందించాలని, ఆసుపత్రుల్లో చికిత్స, డాక్టర్ల వ్యవహారశైలి, అందుబాటులో మందులు, రోగులకు సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టీచర్ల హాజరు అన్ని అంశాలపై దృష్టి పెట్టామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కుపై దృష్టి పెట్టి, ప్రజలు సందర్శించేలా ప్రణాళిక చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని, 12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు. ఇది అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## కంప్యూటర్ ధీటుగా ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కు అవకాశాలు

**గుండాల కృష్ణ ..**

**యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఈ.సి.ఈ. ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు**

*ఖమ్మం డిసెంబర్ 7, ప్రభాత వార్త:*

పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆదరణ తో రానున్న రోజులలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్కు విపరీతమైన కొరత ఏర్పడే అవకాశం ఉందని తద్వారా నైపుణ్యం కలిగిన ఈ.సి.ఈ. , ఈ.ఈ.ఈ. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉన్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల



కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోబొటిక్స్, డ్రైవర్స్ కార్ మరియు పారిశ్రామిక రంగాలలో కంప్యూటర్ సైన్స్ కు ధీటుగా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఆదరణ లభిస్తుందని వారికి సూచించారు. ప్రభుత్వరంగ సంస్థలలో ప్రత్యేకించి జెన్కో, ట్రాన్స్కో, బి.హెచ్.ఈ.యల్, ఇతర రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు కంప్యూటర్ సైన్స్ సంబందిత కోర్సులను నేర్చుకోవడం ద్వారా రెండు విధాల ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి సులభతరం అవుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ , ఈ.సి.ఈ. ఈ.ఈ. ఈ. విభాగ అధిపతులు అమిత్ బింధాజ్, చరణ్ సింగ్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, రవీంద్రబాబు. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




## సైనికుల త్యాగాలే మన జీవితాలు..

**ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్మీ ఫ్లాగ్ డే నిర్వహ ణ..**

**సైనికులు,వారి కుటుంబాల త్యాగ నిరతిని కొనియాడిన విద్యార్థినులు ..**

**పాల్గొన్న చైర్మన్ డా!! కాటేపల్లి నవీన్**

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 7, ప్రభాత వార్త:*

ప్రియదర్శిని కళాశాలలో అమరవీరుల స్మారకార్థం, సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నిధుల సేకరణ. ఖమ్మం ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా దేశ రక్షణలో ప్రాణాలర్పిస్తున్న సైనిక దళాల సభ్యులకు మద్దతుగా అభిమానానికి ప్రతీకగా సాయుధ దళాల సిబ్బంది, వారి కుటుంబ శ్రేయస్సు కోసం నిధుల సేకరణను యూనిట్ నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ పౌరులు ఈ నిర్దిష్ట రోజున రక్షణ దళాలు మరియు వారి కుటుంబాల పట్ల తమ అభిమానాన్ని చూపించే అవకాశం వచ్చిందని, మాజీ సర్వీస్ సభ్యులు యుద్ధ వితంతువులు మరియు వారిపై ఆధారపడిన వారి పరిస్థితి ఈరోజు ఇచ్చే విరాళాల ద్వారా నేరుగా మెరుగుపడుతుందని, ఇది సైనిక సభ్యులు మరియు పౌరుల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని, ఐక్యత మరియు దేశభక్తి భావనను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ..అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ..మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం యొక్క ప్రాముఖ్యత పౌరులు మరియు సైన్యాన్ని ఏకం చేసే సామర్థంతో కనిపిస్తుందని దేశభక్తి మరియు ప్రశంశల సంబంధాన్ని పెంచుతుందని సైనికుల త్యాగాలను స్మరించుకునే రోజు సైనిక సిబ్బంది, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం నిధులు సేకరించే రోజని, మరియు యువతలో దేశభక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించాలని 1949 ఆగస్టు 28న అప్పటి భారత రక్షణ మంత్రి నేతృత్వంలో నిర్మించిన కమిటీ నిర్ణయం తీసుకుందని, ఈరోజు భారత సైన్యం వైమానిక దళం నౌకాదళం మరియు ఇతర సాయుధ దళాలలో ఉన్న సేవలందిస్తున్న సైనికుల త్యాగాలను హైలైట్ చేయడమే కాకుండా సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని నిర్ధారించడం ద్వారా స్పష్టమైన ప్రభావాన్ని సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివ రామకృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు








## గొగ్గలి లక్ష్మిప్రణయ్‌కి అభినందనలు

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్07 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శనివారం కరకగూడెం మండలానికి చెందిన గొగ్గలి లక్ష్మిప్రణయ్ ఇటీవల సీఎంకప్ టోర్నీ పవర్‌లిఫ్టింగ్ స్టేట్ కాంపిటీషన్‌కు ఎంపికైన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ ట్రయల్ విభాగంలో 2వస్థానంలో నిలిచిన లక్ష్మిప్రణయ్ సిల్వర్ మెడల్ దక్కించుకొని స్టేట్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఇక్బాల్‌హుస్సేన్, మండల నాయకులు ఎర్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు దుస్తులు పంపిణీ

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్07 :



మణుగూరు మండలం మద్దులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రం పిల్లలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి, సూపర్వైజర్లు హైమావతి, సుశీల, రాజమణి, భద్రమ్మ, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిగ్రామంలో శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్07 :



ప్రతిగ్రామంలో సీపీఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శనివారం అన్నారం గ్రామంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఐ ఆవిర్భవించి 100సంవత్సరాలు అవుతున్నందున ప్రతివాడలో శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, భాస్కర్, నర్సింహారావు, అరుణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ కౌన్సిలింగ్ గైడ్‌లైన్స్ మార్చాలి

**- మణుగూరు ఏరియా మైనింగ్‌స్టాఫ్**

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్07 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ గైడ్‌లైన్స్ మార్చాలని ఏరియా మైనింగ్‌స్టాఫ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పుడున్న గైడ్‌లైన్స్ ప్రకారం సీనియర్లకు అన్యాయం జరుగుతుందని, సీనియార్టీ ప్రకారం క్వార్టర్లు కేటాయించాలని వారు కోరారు.

## ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 7.



తుపాకులు,లాఠీలతో నిత్యం ప్రజల రక్షణ కోసం క్షణం తీరిక లేకుండా ప్రజాల భద్రత కోసం సేవాలు అందించే పోలీసులు శనివారం శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శభరీష్ ,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశానుసారం ఇ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించే శ్రమధానం చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల విధులను తామే స్వయంగా చేస్తూ ఎస్ఐ రాజ్ కుమార్ నేతృత్వంలో శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లని తొలగించి మొక్కలను నాటారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 7.




తాసిల్దార్ అద్దంకి నరేష్.

మండల పరిధిలోని పినపాక రెవిన్యూ గ్రామం గోపాలరావుపేట శివారులోని సర్వే నెంబర్ 128.విస్తీర్ణం 126.07 గుంటల భూమిని నవోదయ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకు కేటాయించనైనదని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ఇట్టి భూమిని ఎవ్వరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం సంబంధిత ప్రదేశంలో హెచ్చరిక బోర్డును పాతారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,సర్వేర్ నరేష్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిజ్ చేసిన ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**తహసీల్దార్ అద్దంకి నరేష్.**

పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 7.



ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం ఉంటే రెవెన్యూ అధికారులకు నేరుగా తెలపాలని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రం లో గల తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు అక్రమ ఇసుకను మార్కింగ్ చేస్తే ఆ ఇసుకను కార్యాలయానికి తరలించి వేలం వేసేలోపే కొంతమంది అక్రమార్కులు అర్ధరాత్రి తరలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం ఉంటే తాసిల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని తెలిపారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

అశ్వాపురం, డిసెంబర్ 07, ప్రభాతవార్త.

వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చింతిర్యాల కాలనీలో చోటు చేసుకుంది. బాలుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పులగడప్ప ధ్రువన్ (7 ) పాఠశాల నుండి ఇంటికి వెళుతుండగా వీధి కుక్కలు తీవ్రంగా కరిచి గాయ పరిచాయి. బా లుడిని వెంటనే భద్రాచలంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల నుండి చిన్నారులను రక్షించాలని గ్రామస్తులు కోరుతు న్నారు.

## మండలంలో సీఎం కప్ పోటీలు ప్రారంభం

అశ్వాపురం, డిసెంబర్ 07, ప్రభాతవార్త.



మండలంలో సీఎం కప్ క్రీడలు శనివారం ప్రారంభమయ్యాయి. క్రీడలను మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో గంట వరప్రసాద్, నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి వీరస్వామి ప్రారంభించారు. క్రీడా పోటీల్లో భాగంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాపోటీలను పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు నిర్వహిస్తున్నారు.

## దశదినకర్మలకు బియ్యం వితరణ

పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 7.



మండల కేంద్రం పినపాక గ్రామానికి చెందిన కోడిరెక్కల రామక్క(80) అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న గోపాలరావుపేట గ్రామానికి చెందిన కూనారపు సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి దశ దిన ఖర్మలు నిమిత్తం25 కేజీల బియ్యాన్ని అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం,మాజీ సర్పంచ్ గొగ్గెల నాగేశ్వరరావు,కొంపెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల అభివృద్ధి పై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 7,ప్రభాతవార్త:



గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణ సాగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జాప్యం జరిగిందని, ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాసగృహాలు పురాతనమై కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తిస్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్ ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడ షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా మక్కువ చూపుతున్నందున విద్యార్థుల యొక్క ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించి కళాశాలకు , జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్ మరియు పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై కళా ప్రదర్శన



ఇల్లెందు, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనపై తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో బొమ్మెర ముత్యం కళాబృందం పర్యవేక్షణలో ఇల్లెందు మండలంలో కళా ప్రదర్శనతో ప్రజలకు వివరించారు. శనివారం ఇల్లెందు మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబధాల శాఖ ఆధ్వర్యంలో ఈ కళా ప్రదర్శనను నిర్వహించారు. గడిచిన ఏడాదికాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు, విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలెండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యేలా కళా ప్రదర్శనను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పమ్మిర రవి, పాగి వెంకన్న, వెంకట్, నకిరికంటి పాట యంగల కుమారి, గుగులోతు నీల, అమెరికా హుస్సేన్, గ్రామ పెద్దలు, ముక్తి కృష్ణ, రాజు, సూర్నపాక రామకృష్ణ, సువర్ణపాక బాబు, దొర పటేల్, కాంపాటి బాబు, బొమ్మెర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో మౌలిక వసతులను కల్పించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు డివజన్లో ఉన్న వసతి గృహాల్లో మౌళిక వసతులు, ఉన్నత విద్య కల్పనకు కృషి చేయాలని లింగాల జగన్నాథం తెలంగాణ విద్యా కమిషన్ ఆకునూరి మురళిని కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన విద్యాకమిషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళిని మర్యాదపూర్వకంగా కలిసి డివజన్లో ఉన్న వసతి గృహాల సమస్యలను వివరించారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందు డివజన్లో వసతి గృహాల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టి పరిస్థితులను అవగతం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ ప్రతి పాఠశాలలో ప్రారంభించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి

ఇల్లందు టౌన్, ప్రభాతవార్త: గత వారం రోజులుగా జెపిఎస్ హనుమాన్ బస్తి తెలంగాణ స్కూల్ లో



భారత్ స్కౌట్స్, గైడ్స్ జిల్లా కేంద్రములో స్కౌట్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్స్, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్ శిక్షణ తరగతులు నిర్వహించామని స్కౌట్స్, గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు తెలి పారు. శనివారం క్యాంపు ముగింపు కార్యక్రమంలో భాగంగా జరిగినటువంటి గ్రాండ్ క్యాంపుఫైర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్ సమాజ సేవలో ముందుంటారని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, స్కిల్స్ ఎంతగానో అభివృద్ధి అభివృద్ధి చెందుతాయి అన్నారు ప్రతీ పాఠశాల లో స్కౌట్ ,గైడ్ వింగ్స్ ప్రారంభించాలని పేర్కొన్నారు. స్కౌట్ మాస్టర్స్ బేసిక్ కోర్స్ లీడర్ గా రాష్ట్ర ట్రైనింగ్ కమీషనర్ ఎం మోహనరావు, గైడ్ కెప్టెన్ బేసిక్ కోర్స్ గిరిజ , అడ్వాన్స్ గైడ్ కెప్టెన్ కోర్స్ లీడర్ గా ఎన్. భరతమాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుండి నాగ రాజశేఖర్, మాధవరావు, యు. ఆనంద్ కుమారు పాల్గొన్నారు.

## నీటి మీద రాతలుగా కాంగ్రెస్ హామీలు: భాజపా



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: అధికారంలోకి వచ్చేందుకు అమాయక ప్రజలకు ఆరు హామీలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగానే మిగిలాయని భాజపా జిల్లా మాజీ కన్వీనర్ నాళ్ల సోమసుందర్, నియోజకవర్గ ఇంచార్జీ గోపికృష్ణ ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఇల్లెందు పట్టణంలో ద్విచక్రవాహన ప్రదర్శ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రైతు రుణమాఫీ కేవలం కొంత మందికే అయ్యిందని, నేటికీ రైతు బంధు అందలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణ నిధులను దారి మళ్లించి పేదలకు నిలువనీడ లేకుండా చేస్తుందన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు పండుగ పేరుతో సంబురాలు జరుపుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మురళీకృష్ణ, రజత్‌కోరి, పవన్, శివం, సంతు, సందీప్, శివకుమార్ ఖండేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలను చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనే తదితర సమస్యలతో ఈ నెల 13న పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై సమ్మె చేస్తే కనీసం పట్టించుకోలేదని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరమైనా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వెంకన్న, గోపి, కౌసల్య, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి, ఐఐఎం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



భారత దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలైన ఐఐటి, ఐఐఎంలలో చదువుతున్న సింగరేణి ఎస్.సి.డబ్ల్యు.ఏ ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్‌మెంట్ను సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ఏరియా జీఎం వీసం కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఏరియాలో ఉద్యోగుల పిల్లలు ఎవరైనా ఈ విద్యాసంస్థలలో చదువుతున్నట్లైతే వారు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజును యాజమాన్యం చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఫీజు రియంబర్స్‌మెంట్ పొందేందుకు ఈ నెల 31.1.2025లోపు సంబందిత అధికారి ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు ఐఐటి, ఐఐఎంలో పొందిన అడ్మిషన్ నెంబర్, ట్యూషన్ ఫీజు రశీదును జతపరుచాలని పేర్కొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## హరిహర క్షేత్రంలో నేడు మహాపడి పూజ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలో నేడు మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హరిహర క్షేత్రం ఆలయ ఛైర్మెన్ గందె సదానందం తెలిపారు. ఈ మహాపడి పూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, కుటుంబ సభ్యులు, అయ్యప్ప భక్తులు, పుర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప దేవాలయంలో నిత్యాన్న ప్రసాద కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతుందని తెలిపారు. మహా పడిపూజ అనంతరం స్వామి వారి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

## డ్రగ్స్‌తో యువత భవిష్యత్తుకు సంకెళ్లు తప్పవు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: డ్రగ్స్ కు అలవాటు పడితే యువత తమ భవిష్యత్తుకు సంకెళ్లు వేసుకున్నట్లేనని ఎస్సై సందీప్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన బాలల వసతి గృహాల్లో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, హేళన చేయడం, దూషించడం వంటి వికృత చేష్టలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాగింగ్ నిషేధ చట్టం 1997 ప్రకారం సెక్షన్ 4 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని జల్సాలు చేయడం, సమయాన్ని వృధా చేయడం, మత్తు పదార్థాలకు బానిసలు కావడం వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్‌వాడకం వల్ల యువత సహనం కోల్పోయి సంఘ విద్రోహులుగా మారే అవకాశం లేకపోలేదని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటూనే సంఘంలో, తల్లిదండ్రుల వద్ద మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవాలని అన్నారు. విద్యార్థులు, యువత భావి భారత పౌరులని దేశంలో అధిక శాతం యువతేనని ర్యాంగిగ్, డ్రగ్స్, సైబర్ నేరాల వలలో పడొద్దని వాటి నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వా వార్డు కౌన్సిలర్ సంద బిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, లైబ్రరీ అసోసియేషన్ నాయకులు కలం ప్రసాద్, సుదర్శన్‌కోరి, వార్డెన్లు చందు, భరత్, ఏఎన్ఎం శిరోమణి, సంద ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సిఎం కప్ పోటీలు



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గ్రామ పంచాయతీ స్థాయి సిఎం కప్ పోటీలు శనివారం స్థానిక గుడ్‌న్యూస్ పాఠశాల ఆవరణలో జరిగాయి. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ క్రీడలను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ కృష్ణప్రసాద్ పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ క్రీడలు జరుగుతాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను మండల స్థాయిలో ఈనెల 10,11,12న జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

## అప్పారావుపేట కర్మాగారాన్ని పరిశీలించిన అధికారులు

*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని ఆయిల్‌ఫెడ్ అధికారులు శనివారం సందర్శించారు. ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్లాంట్ సిబ్బంది యంత్రాల పనితీరు, క్రషింగ్ విధానం, ఇతర అంశాలను పరిశీలించారు. వార్షిక నిర్వహణకు సంబంధించి గెలల దిగుమతి, ప్లాంట్ ద్వారా బయటకు వచ్చిన ముడిసరుకు, ఆయిల్‌శాతం తదితర అంశాల పనులను పరిశీలించారు.

## పేటలో బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పరిపాలన మీద బిజెపి ఆధ్వర్యంలో చార్జిసీటు విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపుల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలు చెప్పి మోసం చేసిందన్నారు. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని దానికి ప్రజలు ఇప్పుడు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమలో మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్, ప్రశాంత్, శంకర్, దేవి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సిబ్బందికి రెండు తలల పాము అప్పగింత

*తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త*
మండల కేంద్రమైన తల్లాడలోని ముస్లిం బజార్‌లో సంచరిస్తున్న రెండు తలల పాము (శిఖండి) ను శనివారం మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి స్థానికుల సహకారంతో పట్టుకుని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో అటవీశాఖ తల్లాడ రేంజ్ అధికారి ఉమా ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ డి. సైదులు శిఖండిని బస్తాలో భద్రపరచి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా పామును అడవిలో వదిలివేయనున్నట్లు రేంజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నన్నేసా, జానీ, రాము తదితరులున్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
సిఎం కప్ క్రీడాపోటీలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సిఎం కప్ పోటీలలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా పోటీలను నిర్వహిస్తున్నారు. కాగా మండలంలోని మందలపల్లి ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో చేపట్టిన పంచాయతీ స్థాయి ఆటల పోటీలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటి చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, సొంగా ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.

## రింగ్‌రోడ్ సెంటర్‌లో లారీ బోల్తా గుంతలో ఇరుక్కుపోయిన స్కూల్ బస్



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లో కర్రలలోడ్ వెళ్తున్న లారీ బోల్తా పడింది. టర్నింగ్‌లో లారీ బోల్తా పడటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం తెల్లవారుజామున సత్తుపల్లి వైపు నుండి జంగారెడ్డిగూడెంవైపు సుబాబుల్ లోడ్‌తో వెళ్తున్న లారీ స్థానిక రింగ్‌రోడ్ సెంటర్ టర్నింగ్‌లో ఉన్న గోతిలో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రధాన టర్నింగ్‌లో బోల్తా పడటంతో వాహనాలు కొద్దిసేపు



నిలిచిపోయాయి. అంతే కాకుండా అదే ప్రాంతంలో గుంతలో ఓ స్కూల్ బస్ కూడా ఇరుక్కుపోయింది. దీంతో వాహనాలను మరో దారివైపు మళ్ళించారు. ప్రధాన రింగ్‌లో భారీ గుంతలను పూడ్చడంలో అధికారలు అలసత్వం వహిస్తున్నారని వాహన దారులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఇక్కడ వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేడు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమాణ స్వీకారం

*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
నేడు దమ్మపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వాసం రాణి శ్రీనువాస్ ప్రమాణ స్వీకారం జరుగుతుందని వాసం ప్రశాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా పదవిని స్వీకరిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.






**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## డ్వాక్రా మహిళశక్తి యూనిట్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



ప్రజా విజయోత్సవాలలో భాగంగా డ్వాక్రా మహిళలకు మంజూరైన మహిళ శక్తి యూనిట్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. మండలంలోని పట్వారిగూడెం, మల్కారం, గుత్తవారిగూడెం, దమ్మపేట, మందలపల్లి, ఆకినేపల్లి, ప్రకాష్‌నగర్ కాలనీ, వడ్లగూడెం, గట్టుగూడెం, నాచారం, నాగుపల్లి గ్రామాలలో పర్యటించిన జారె రూ.37లక్షలతో మహిళా సంఘాలకు మంజూరైన కిరాణా, ఫ్యాన్సీ షాప్‌లు, చికెన్ షాప్, పెరటికోళ్ళ పెంపకం, మసాలా పచ్చళ్ళ తయారీ, కాంక్రీట్ మిల్లర్, మొబైల్‌షాప్, టిఫిన్ సెంటర్ యూనిట్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు రుణాలను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, జిల్లా దిశకమిటి సభ్యురాలు సొంగ ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రకళా పోటీలు

*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు శనివారం చిత్రకళా పోటీలు నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ చిత్రకళా పోటీల్లో 24 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో నెహ్రూనగర్ పాఠశాలకు చెందిన వై హర్షిత ప్రథమ బహుమతి, నందమూరినగర్ పాఠశాలకు చెందిన సిహెచ్ సాయిలక్ష్మి ద్వితీయ బహుమతి, గాంధీబొమ్మ సెంటర్ ఉర్దూ పాఠశాలకు చెందిన సిహెచ్ విష్ణు తృతీయ బహుమతి సాధించగా సిహెచ్ మోక్ష(చిన్నంశెట్టిబజార్), జె రిషి(పేటమాలపల్లి), ఎ వీక్షిత అశ్వారావుపేట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కన్సులేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థిని పుట్టినరోజు వేడుక

*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పట్వారిగూడెం ఎంపిపిఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థిని పుట్టినరోజు వేడుకను నిర్వహించారు. పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న కణితి హారిక యషశ్రీ పుట్టినరోజును పాఠశాల హెచ్‌ఎం మెచ్చు వెంకటేశ్వర్లు సమక్షంలో నిర్వహించారు. కాగా విద్యార్థిని తండ్రి కణితి వెంకటేశ్వరరావు పాఠశాలలోని విద్యార్థులందరికి పన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద, కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విశ్రాంత ఉద్యోగి



<u>*వైరా, డిసెంబర్07,ప్రభాతవార్త:*</u>

ఖమ్మం జిల్లా వైరాలో ఓ విశ్రాంత ఉద్యోగి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కకున్నారు. రూ.15లక్షల సొమ్మును తన చేజేతులా తన బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత బంధువులకు తెలియడంతో వెంటనే బాధితుడితో కలిసి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్ర, శనివారాల్లో ఈ సైబర్ నేరగాళ్ల బెదిరింపులతో విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు భయంతో భీతిల్లిపోయారు. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వైరా మున్సిపాలిటీ 13వ వార్డు హెచ్‌పి పెట్రోల్ బంకు సమీపంలో ఉంటున్న విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు ఈ సైబర్ నేరగాళ్ల బాధితుడయ్యాడు. నర్సింహారావు ఉమ్మడి వరంగల్ జిల్లా కమలాపురంలోని ఓ పేపర్ బోర్డులో ఉద్యోగిగా పనిచేసి రిటైర్డ్ అయి వైరాలో నివాసం ఉంటున్నారు. ఆయనకు శుక్రవారం మధ్యాహ్నం వాట్సప్ ఫోన్ కాల్ వచ్చింది. తాము ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు ఐదు విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నారని, ఎక్కడికి వెళుత్నూరని ప్రశ్నించారు. తాను ఎలాంటి విమాన టిక్కెట్లు బుక్ చేసుకోలేదని నర్సింహారావు సమాధానమివ్వడంతో ఈ విషయం ఏదో తేడాగా ఉందని సిబిఐకి ఫిర్యాదు అందిందని వాట్సాప్ కాల్ చేసిన సదరు వ్యక్తి బెదిరించాడు. ఆ వెంటనే వీడియోకాల్‌లోకి వచ్చిన మరో ముగ్గురు కలిసి నర్సింహారావుతో మాట్లాడి బెదిరింపులకు పాల్పడ్డారు. వీడియో కాల్‌లో ఉన్న ఆగంతకులు నర్సింహారావుకు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నర్సింహారావు మాత్రం ఆగంతకులకు కనిపించారు. మీ దగ్గర హవాలా వ్యాపారం చేస్తున్నారని, సుప్రీంకోర్టు నుంచి ఆ మేరకు సమన్లు వచ్చాయని, మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి ఉంటుందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్ట్ చేయకుండా విచారించాలంటే సుప్రీంకోర్టు ఆడిట్ విభాగానికి జమ చేయాలని ఆదేశించారు. ఈ విషయాన్ని మీ బంధువులకు, స్నేహితులకు, పోలీసులకు, ఇతరులకు ఎవరికైనా చెబితే వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించడంతో నర్సింహారావు భయకంపితులయ్యారు. శుక్రవారం మాదిరిగానే శనివారం కూడా సైబర్ నేరగాళ్ళు నర్సింహారావుకు ఇదేవిధంగా వీడియోకాల్ చేసి బెదిరించారు. కోల్‌కత్తాలోని బంధన్ బ్యాంకుల్లోని రామా ఎంటర్‌ప్రైజస్ ఖాతాలో రూ.15లక్షలు జమ చేయాలని, లేనట్లయితే వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. భయకంపితుడైన నర్సింహారావు శనివారం మధ్యాహ్నం వైరాలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో ఉన్న తన ఖాతా నుంచి సైబర్ కేటుగాళ్లు ఆదేశించిన ఖాతా నెంబర్‌కు రూ.15లక్షలు బదిలీ చేశారు. మళ్లీ మరో రూ.5లక్షలు బదిలీ చేయాలని సైబర్ నేరగాళ్ల బెదిరింపులక దిగారు. ఆ తర్వాత కొంతసేపటికి తమ ఇంటికి వచ్చిన బంధువులకు నర్సింహారావు భయంతో వణికపోతూ ఈ విషయాన్ని తెలిపారు. వెంటనే బంధువులు నర్సింహారావుకు ధైర్యం చెప్పి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి రాష్ట్ర సైబర్ క్రైం విభాగానికి బదిలీ చేశారు.


## అసెంబ్లీ సాక్షిగా రిజర్వేషన్‌పై ఇచ్చిన హామీ నెరవేర్చాలి



<u>*తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త*</u>

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రిజర్వేషన్‌పై ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జాతీయ నాయకులు, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇంఛార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన తల్లాడ అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ప్రధమ మండల సమావేశంలో ఏపూరి వెంకటేశ్వరరావు, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారెల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, సురేష్, ఇస్నేపల్లి సురేందర్, మోదుగు బలరాం, ఉద్దగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్



<u>*తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త*</u>

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ఇస్నేపల్లి శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆలయంలో జరిగిన కార్యక్రమంలో దయానంద్‌తో పాటు మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు కాపా సుధాకర్,పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పలువురు జర్నలీస్టులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## తల్లాడలో శ్రీ సుబహ్మ్రణ్యేశ్వరస్వామి జయంతి వేడుకలు

<u>*తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రమైన తల్లాడలో శ్రీ సుబహ్మ్రణ్యేశ్వరస్వామి జయంతి సందర్భంగా కావిడి సేవ, పల్లకి సేవ నిర్వహించారు. కొత్తగూడెం రోడ్‌లోని ఆలయం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో కావిడి సేవ, పల్లకి సేవలో ఆకర్షణగా నిలిచారు. ఆలయ చైర్మన్ యాసా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తమిళనాడులోని పలని దేవాలయంలో ఈ సాంప్రదాయం కొనసాగిస్తుండగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరాగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

## ప్రజాపాలన విజయోత్సవాల ర్యాలీ



<u>*వైరా, డిసెంబర్07,ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రైజింగ్ టుకే రన్ కార్యక్రమంలో విద్యార్థినిలతో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ర్యాలీలు పాల్గొన్నారు. వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన తెలంగాణ విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా మెప్మా ద్వారా డ్రోక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు చెక్కును ఆవిష్కరించి అనంతరం ర్యాలీ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరకాలం ముగిసిందని, ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ప్రజా సంక్షేమ పధకాలను ప్రజాపాలన ద్వారా అందించడం జరిగిందని, వైరా నియోజకవర్గాన్ని కాంగ్రేస్ ప్రభుత్వంలో సస్యశ్యామలం చేస్తున్నామని, ఇప్పటికైనా వైరా నియోజకవర్గానికి రూ.1000కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఇది కాదా ప్రజాపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ వేణు, చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బొర్రా రాజశేఖర్, 5వ వార్డు కౌనినసలర్ మాదినేని సునీత, బత్తుల గీత, శీలం వెంకటనర్సిరెడినడ, రాజశేఖర్, కట్ల రంగారావు, ఏదునూరి సీతారాములు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత కంటి వైద్యశిబిరం

<u>*వైరా, డిసెంబర్07,ప్రభాతవార్త:*</u>

వైరా లయన్స్‌క్లబ్ లయన్స్ కంటి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవంతమైంది. కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ప్రాధమిక పాఠశాల నందు 72 మందికి డాక్టర్ జి.రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూరల్ గ్రామాల్లో మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు. ఈ కార్యక్రమంలోక్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, పాఠశాల హెడ్‌మాస్టర్ నంద్యాల వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, వై.బుచ్చిరామారావు, బి.రామారావు, లయన్స్‌కంటి ఆసుపత్రి కాంపౌండర్లు జి.నాగేశ్వరరావు, కె.గోపి, ఎం.మమత, జి.రాణి, సుమాదేవి తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడి పై అవగాహన...



<u>*కారేపల్లి,డిసెంబర్ 07 ప్రభాతవార్త*</u>

ప్తరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని,దేశ ప్రగతికి విద్యార్థులే మూల స్తంభాలని వైద్యాధికారి సురేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొగాకు,గంజాయి,మత్తు పదార్థాలపై, పోటీ పరీక్షల్లో భయం అనే అంశాలపై ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు.విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలని,త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు.మత్తుకు అలవాటు అయితే జీవితం దుర్భరం అవుతుందని,సకాలంలో నిద్రపోవాలని, వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత వస్తుందన్నారు.టెలిమానస్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది అందరూ హాజరై 14416 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

<u>*కారేపల్లి రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :*</u>

సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామంలో శనివారం ముమ్మరంగా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా నాయకుడు మండేపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య పలువురికి సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం శ్రమించే తెలుగుదేశం పార్టీ సంస్కరణలకు పెట్టింది పేరుగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలన ప్రజలందరూ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కమిటీ సభ్యులు వడ్డే పెద్ద అప్పారావు, దారావత్ పాండ్య నాయక్, కొల్లి తిరుపతయ్య, కారేపల్లి మండల యువత అధ్యక్షులు, ఖమ్మం జిల్లా టి ఎన్ ఎస్ ఎఫ్ కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ సేవా సమితి కారేపల్లి మండల అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొత్త వెంకట్ చౌదరి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోడిమల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లావుడియా తండ పాఠశాలను సందర్శించిన డిడి

<u>*కారేపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

సింగరేణి మండలం పరిధిలోగల లావుడియా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఖమ్మం జిల్లా డిడి విజయలక్ష్మి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించడంతోపాటు ఇంగ్లీషులో మాట్లాడటం చదివించడం చతుర్విధ ప్రక్రియలను పరిశీలించారు. విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయుడు కేరోత్ రాములు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ రూపొందించిన ఉద్దీపక పుస్తకాన్ని పిల్లల కోసం ప్రత్యేకంగా రచించారని వాటిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు.

## నూతన వధూవరులు ఆశీర్వదించిన ప్రముఖులు

<u>*వైరా, డిసెంబర్07,ప్రభాతవార్త:*</u>

వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల కుమారెనచిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి రాగ సృజన పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగింది.మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బొర్రా రాజశేఖర్, లగడపాటిప్రభాకర్‌రావు, గ్రంధి ప్రవీణ్‌కుమార్, పులి కృష్ణార్జున్‌రావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, వై.బుచ్చిరామారావు, మిట్టపల్లి శివ, నాగభూషణం, వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి గుంటి పద్మ, మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# కుమ్మరకుల" జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలి

సత్తుపల్లి డిసెంబర్7 ప్రభాత వార్త

కుమ్మర కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారు కాబట్టి కుమ్మరలకు జనాభా ప్రతిపాదిక నారిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఐఎఎస్ రిటైర్డ్ బృందానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్ శనివారం వినతి పత్రం ఇవ్వటంతో పాటు బహిరంగ విచారణలో కుమ్మరుల వక్షాన సమస్యలను కమిటీ బృందానికి తెలియజేయడం జరిగింది. కుమ్మర కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని, బిసి కులములో అనేక కులాలు ఉన్నందున మా కుమ్మర కులానికి న్యాయం జరగటం లేదని తెలియజేయడం



జరిగింది. కుమ్మర కుల జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని, బీసీ బీ నుండి బీసీ ఏ గ్రూపులో కుమ్మరులను చేర్చాలని కోరడం జరిగింది. అలాగే మట్టితో తయారయ్యే పరిశ్రమలన్నీ కుమ్మరులకే అనుమతులు లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వ సబ్సిడీతో కుమ్మర కులస్తులను పరిశ్రమల కోసం ప్రోత్సహించాలని వినతి పత్రంలో తెలియజేశారు రాష్ట్రంలో ఉన్న 3500 మంది కుమ్మర వృత్తిపై శిక్షణ పొంది ఉన్నారని వారికి అధునాతనమైన యంత్రాలను పూర్తిస్థాయి సబ్సిడీతో అందజేయాలని కోరడం జరిగింది. అలాగే రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రం లాలో కుమ్మర వృత్తి ఆధునికరించినందున అలాంటి యంత్రాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి కుమ్మర వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు కుమ్మరవృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ బృందాన్ని కోరడం జరిగింది.

# మున్సిపాలిటీలో సిమెంట్ బల్లలు రగడ

## హనుమాన్ నగర్ లో ఏ ఈ పై తిరగబడ్డ జనం

సత్తుపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో వీధుల్లో సిమెంట్ బల్లలు ఏర్పాటుపై మున్సిపల్ అధికారిపై స్థానికులుశనివారం తిరగబడ్డారు. వివరాల్లోకెళ్తే పట్టణంలోని హనుమాన్ నగర్ లో మున్సిపల్ ఏఈ సురేష్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లను వేయటంతో హనుమాన్ నగర్ కాలనీవాసులు బల్లపై టిఆర్ఎస్ కలర్ తో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేరు ఉండటంతో ఆగ్రహించి ఏ ఈ సురేష్ పై వాదనకు దిగారు. ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద పేరు లేకుండా టిఆర్ఎస్ రంగుతో ఈ బల్లలను





వీధిలో వేయటంతో మునిసిపల్ అధికారిపై తిరగబడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా వివాదం జరుగుతున్న ప్రదేశంలో మున్సిపల్ ఏఈ సురేష్ ను నిలదీశారు మున్సిపాలిటీలోని ఎన్ని వార్డుల్లో సిమెంట్ బల్లలు వేశారు ఎంత ఖర్చు చేశారు వివరాలు చెప్పాలని వారు ఏఈ ని నిలదీశారు కాంగ్రెస్ గవర్నమెంట్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి పేరుతో పాటు మూడు రంగులు వేయాలని స్థానికులు ఏ ఈ నీ నిలదీశారు. ఎమ్మెల్యేప్రోటోకాల్ పాటించకుండా వేసిన బల్లను సైతం స్థానికులు ధ్వంసం చేశారు. ఈ విషయమై స్థానిక మున్సిపల్ అధికారులను సంప్రదించ దానికి ప్రయత్నం చేయగా వారు ఎవరు అందుబాటులో లేరు.

## బెటాలియన్‌లో న్యాయ చైతన్య సదస్సు

సత్తుపల్లి డిసెంబర్ 7 ప్రభాత వార్త



సత్తుపల్లి మండలం బి గంగారం 15వ గిరిజన బెటాలియన్ల నూతనంగా శిక్షణ పొందుతున్న పోలీసు కానిస్టేబుళ్లకు మండల న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు ను శనివారం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఆరువ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి ఎం .శ్రీనివాస్ సీనియర్ సివిల్ జడ్జి షేక్ .మీరా ఖాసిం సాహెబ్ పాల్గొని నూతనంగా శిక్షణ పొందుతున్న పోలీసు కానిస్టేబుళ్లకు న్యాయ పరమైన అంశాలపై మరియు చట్టాలపై పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా వివరించి అవగాహనను కల్పించటం జరిగినది. భవిషత్తులో విధినిర్వహణలో భాగంగా న్యాయాలపై మరియు చట్టాలపై అవగాహన ఉంటే దేశ మరియు సమాజ అభివృద్ధికి, శాంతి భద్రతలకు అవకాశం కలుగుతుందని జడ్జీలు శ్రీనివాసు మీరా ఖాసీం సాహెబ్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్డి .రంగారెడ్డి మరియు బెటాలియన్ ట్రైనింగ్ ఆర్ ఐ సిహెచ్ వి శ్రీనివాసరెడ్డి మరియు ఆర్.ఎస్.ఐ లు ట్రైనింగ్ సిబ్బంది పాల్గొనటం జరిగినది.

## చిన్నారుల పై దాడులు గురించి అవగాహ న

సత్తుపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త



చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులు బాల్య వివాహాలు తదితర వాటిపై అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన జరిగింది. మండల పరిధిలోని గంగారం హైస్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గ హాజరై చిన్నారులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు బాల్య వివాహాలపై , గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వై చేతుల శుభ్రతపై ప్రాజెక్ట్ అధికారి కనకదుర్గ అవగాహన కల్పించడం జరిగింది . కార్యక్రమంలో సిడిపిఓ కనకదుర్గ, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ నుండి అవుట్ రిచ్ వర్కర్ కే స్రవంతి ఎంహెచ్ఎల్పి డాక్టర్ నవ్యశ్రీ , స్కూల్ హెచ్ఎం జయరాజ్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ పిల్లలు హాజరైనారు,

## పెద్దచెరువు కట్టపై పోటెత్తిన భక్తులు



కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త

కల్లూరు సమీపంలోని పెద్దచెరువు కట్టపై శివాంజనేయస్వామి ఆలయం ఆవరణలో శనివారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా తెల్లవారుఝామున 3 గంటల నుండి సుబ్రహ్మణ్యస్వామిని ఆరాధించి, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కొంత మంది దంపతులు కూర్చొని వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వివాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు హైటెక్ అయ్యగారు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్వాహకులు కల్లూరు మండలం, బత్తులపల్లి వాస్తవ్యులు మంచాల రత్నం భారతి, దీప్తి రాణి, చాపాల శ్రీనివాస్, శ్రీస్వాతి, ఆద్యశ్రీ నిహిత, శరణ్ముఖి, నరహరశెట్టి మురళి, అమితా ప్రియదర్శిని, వారి కుటుంబ సభ్యులు మేళతాళాలతో స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల పరిసర ప్రాంత భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సుబ్రహ్మణ్యస్వామి కృపా కటాక్షంలో పాల్గొన్నారు.

## ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు



కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త

కల్లూరు మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో శనివారం నుండి ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం కల్లూరు మినీ స్టేడియం గ్రౌండ్‌లో వాలీబాల్ క్రీడా ప్రాంగణం నందు పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎఎంసి ఛైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎంఈఓ నివేది, ఎంపిడిఓ డి. చంద్రశేఖర్,



తహశీల్దార్ పులి సాంబశివుడు, గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నందిశెట్టి నాగేశ్వరరావు, టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శులు బానోతు భీమా, పసుపులేటి వీరరాఘవయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త

కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన దొడ్డా వెంకటేశ్వరరావు, రుక్మిణిల కుమా రుడు శ్రీనాథ్‌చౌదరి, నాగళ్ళ వెంకటేశ్వర్లరావు, రమాదేవి దంపతుల కుమార్తె అలేఖ్యల వివాహ శుభ కార్యక్రమానికి శనివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో పసుమర్తి వెంకటేశ్వరరావు, ఆవిటి మారేశ్వరరావు, మండల పల్లి నాగేశ్వరరావు, మోరంపూడి చంద్రశేఖర్, నాగళ్ళ నరసింహారావు, మట్ట పర్తిశ్రీనివాసరావు,ఆళ్ళరంగారావు,రాయలరంగారావు తదితరులున్నారు.

# చెరకు రైతుల సంక్షేమమే మధుకాన్ షుగర్స్ లక్ష్యం

## -మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ వై.కోటయ్య వెల్లడి



నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: చెరకు రైతుల సం క్షేమమే లక్ష్యంగా మధుకాన్ షుగర్స్ యాజమాన్యం కృషి చేస్తోందని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అసిస్టెంట్

వైస్ ప్రసిడెంట్ వై.కోటయ్య వెల్లడించారు. శనివారం రాజేశ్వరపురం గ్రామ సమీపం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నందు 2024-25 సంవత్సరంకు గాను ఫ్యాక్టరీ నందు చెరకు క్రషింగ్‌ను ఆఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ వై.కోటయ్య దంపతులు, కేన్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.రవీంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ వై.కోటయ్య, కేన్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.రవీంద్రరావు మాట్లాడుతూ 2023-24 సంవత్సరంకు గాను మధుకాన్ షుగర్ ప్యాక్టరీ నందు 2,31,270 మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ జరిపి 9.90శాతం రికవరి సాధించినట్లు వారు చెప్పారు. ఫ్యాక్టరీ ఇబ్బందుల్లో ఉన్నా రైతుల శ్రేయస్సు కోసం చెరకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గడచిన ఏడాదిలో అనేక పారితోషకాలతో పాటు సబ్సిడీలను అందజేసినట్లు చెప్పారు. సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు చెరకు

దిగుబడి అధికంగా వచ్చే విధంగా మంచి నాణ్యమైన చెరకును దిగుబడి అయ్యే విధంగా రైతులు చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూ.116లు కలిపి మెట్రిక్ టన్నుకు రూ.3,400 లు చొప్పున కొనుగోలు చేస్తున్నామన్నారు. గడచిన ఏడాది కంటే రూ.210లు అదనంగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగా చెరకు వేసే రైతులకు ఎకరానికి మూడు టన్నుల విత్తనం, కానీ, రూ.10,200లు విలువ గల నర్సరీ మొక్కలను అందజేయనున్నట్లు వారు చెప్పారు. ఈ ఏడాది చెరకు వేసే రైతులకు 2024 అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి 2025 మే 31వ తేదీ మద్య నాటిన రైతులకు మాత్రమే ఈ విత్తన రాయితీ అమలు అవుతుందని వారు చెప్పారు. కూలీల ఖర్చు ఎక్కవ కావడం, చెరకు కొట్టే కూలీల సంఖ్య తక్కువ కావడం, కూలీలు దొరకక పోవడం వంటి పరిణామాలతో రైతులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రైతులు యంత్రాలతో కోసే విధంగా వెడల్పాటి సాళ్లను వేసుకోవాలని సూచించారు. క్రషింగ్ సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించినట్లు వారు చెప్పారు. సకాలంలో చెరకును ఫ్యాక్టరీకి తీసుకువచ్చి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్‌లు జూకూరి గోపాలరావు, యాసా విష్ణువర్ధన్‌రెడ్డి, చెరకు రైతులు నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వరరావు, చింతనిప్పు సైదులు, కొత్త

అంజిరెడ్డి, తలశిల గోపాలరావు, యడవల్లి నాగరాజు, రచ్చ నర్సింహరావు, భవనగిరి కిరణ్, చెరకు రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

## -ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు వెల్లడి



నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యాక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు వెల్లడించారు. వాసవి క్లబ్ సభ్యులు అందరూ ఐకమత్యంతో సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన చెప్పారు. 2025 సంవత్సరంకు గాను ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వరరావు 'ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్' గా అవార్డ్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు గ్రహీత కొత్త వెంకటేశ్వరరావు జన్మస్థలమైన నేలకొండపల్లి నందు శనివారం స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి, మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎలెక్టెడ్ గవర్నర్ జనవరి 2025 టీమ్‌కు సంభందించి క్లబ్ అధ్యక్షులను, రీజియన్ ఆఫీసర్స్, డిస్ట్రిక్ ఆఫీసర్స్, యాక్టివ్‌గా ఉన్న లీడర్లను త్వరలో అధికారికంగా ప్రకటిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, స్థానిక కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కొత్త రమేష్, యర్ర నాగేశ్వరరావు, అప్పన ధనుంజయరావు, మాటూరి సుబ్రమణ్యం, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, గెల్లా శ్రీధర్, రేగూరి వాసవి, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, అత్తులూరి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## -ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి



నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: ఈ నెల 8వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాయం నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్న 24వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం

నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌లతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలను అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసన్ డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ హస్నద్‌బాబా రోగులకు వైద్య సేవలను అందిస్తారని చెప్పారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వైద్య శిభిరంకు రావాలన్నారు. బిపి, షుగర్ వ్యాధి రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6గంటల నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే ఉచిత వైద్య శిభిరం జరుగుతుందని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరిం3తగా అందుబాటులోకి తీసుకు రావాలనే సేవా దృక్పదంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. మరింత సమాచారం కోసం ఈ క్రింది సెల్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లను సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కమిటి సభ్యులు గుడవర్తి నాగేశ్వర రావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకరరావు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

## -వెలమ అసోసియేషన్ జిల్లా నేతలు డిమాండ్



నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: వెలమ సామాజిక వర్గంను అసభ్య పదజాలాలతో ధూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరవల్లి శంకరరావు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని పద్మనాయక వెలమ అసోసియేషన్ జిల్లా నాయకులు చెరువు నర్సింహరావు, సాగి రామారావు, శెట్టిపల్లి నరసింహరావు, పగిడిమర్రి వెంకట్వేంరావు, పగిడిమర్రి అజయ్, సెట్టిపల్లి రాము, కమదన ప్రవీణ్, పేరాల అనీల్, రహతు గోపాలరావు, కమదన కిషన్‌రావు డిమాండ్ చేసారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ వెలమ కులస్థులను అంతు చూస్తానని బెదరించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకరరావు చేసినవ్యాఖ్యానాలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేగా బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న శంకరరావు తప్పుడుగా వ్యాఖ్యానాలు చేయడం మంచి పద్ధతి కాదని వారు అన్నారు. వెలమ కులస్థుల మనాభావాలను దెబ్బతీసే విధంగా వాఖ్యానాలు చేసిన ఎమ్మెల్యే శంకరరావు పై ప్రభుత్వం విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

# డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలజాబితా విడుదల

కూసుమంచి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :



కూసుమంచి మండలంలోని 41గ్రామ పంచాయతీలలో, మండల కేంద్రంలో నోటీస్‌బోర్డులో డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా అంటించామని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో నేడు శనివారం నుంచి 12 డిసెంబర్ వరకు గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని కిష్టాపురం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ మాధవి నోటీస్‌బోర్డులో జాబితా ప్రతులు గ్రామస్తుల సమక్షంలో అంటించారు. అంతేకాకుండా డిసెంబర్ 12న అన్ని పార్టీల నాయకులతో మండలపరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

# తల్లిదండ్రులు పిల్లలపై దృష్టిపెట్టాలి..

కూసుమంచి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :



విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీ వీరభద్రరావు అన్నారు. శనివారం కళాశాల ఆవరణంలో నిర్వహించిన తల్లిదండ్రులు, విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధపెట్టి వారి ప్రవర్తనగురించి ఆరా తీస్తుండాలని సూచించారు. పిల్లలను కళాశాలకు ప్రతిరోజు పంపించాలని కోరారు. నిర్ధేశించిన 95రోజుల విద్యాప్రణాళిక ప్రకారం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ప్రణాళిక ప్రకారం హాజరైతే విజయం తథ్యంఅని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సలహాలు స్వీకరించారు. వాటి ప్రకారం ప్రణాళిక ఏర్పాటు చేసి పిల్లలను సిద్ధం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### చట్ట సభలో ప్రజా సమస్యలపై చర్చ జరగాలి

### ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**మధిర డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో రైతులందరికీ ఏ షరతులు లేకుండా రుణమాఫీ జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. చింతలచెరువు కోటేశ్వరరావు, బండి పద్మ వాసిరెడ్డి వరప్రసాద్, మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ(ఎం) మధిర డివిజన్ 19వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మందడపు ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలో మల్లారం గ్రామ ప్రజలు పూలమాలతో తమ్మినేని వీరభద్రం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ జెండా ను నియోజకవర్గ కన్వీనర్ పొన్నం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభలో తమ్మినేని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు లెక్కలేనని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు హామీలను మరచి పనిచేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితిలో నెలకొన్నాయని అన్నారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం తప్ప ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించే ప్రయత్నం జరగడం లేదన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అభివృద్ధిపై చర్చ కొనసాగాల్సిన అవసరం ఉన్నదని తమ్మినేని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 400 హామీలను ప్రజలకిచ్చి ఉచితబస్సు మినహా ఏ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ ఇంకా 40 శాతం మంది రైతులకు జరగలేదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న రూ.15000, కౌలుదారులకు కూలీలకు ఇస్తామన్న సాయం నేటికీ ప్రకటించలేదని అన్నారు. మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి వూసే లేకుండా పోయిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోయిందని, చేసిన వాగ్దానాల నిలబెట్టుకో పోగా చెప్పని వాటిని హైడ్రా పేరుతో పెద్దోళ్ల ఇల్లు కూలగొడితే పరవాలేదు కానీ, మధ్యతరగతి వాళ్ళని ఇండ్లు కూలగొట్టి ఇబ్బంది పెడుతున్నారని, నష్టపరిహారం ఇవ్వడం లేదు, మూసీ నది పేరుతో 17000 ఇండ్లు కులగోడుతున్నారని ఇది కరెక్ట్ కాదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అందరూ బ్రాహ్మణులే లొట్టిలో కళ్ళు ఏమైంది ,అన్నట్టు మన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాకి ఈ ఏడాది కాలంలో ఏమొచ్చిందని పరిశీలన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు జరగట్లేదన్నారు. ప్రజల్లో తమ సమస్యల పట్ల చర్చించుకొని పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప మరో మార్గం లేదని అన్నారు. నిస్వార్థంగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమే అని ప్రజలకు గుర్తిస్తున్నారని, ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఎర్రజెండా ఉద్యమిస్తుందన్నారు. కార్మిక యువత రైతాంగం మహిళా సమస్యల పై ఉద్యమాలకు సిపిఎం పార్టీ శ్రీకారం చుట్టిందని అన్న ఆయన, రానున్న కాలంలో కమ్యూనిస్టుల పై బాధ్యత పెరుగుతుందని అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎం సాయిబాబా, జిల్లా జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మడిపల్లి గోపాలరావు, దొండపాడు వెంకటేశ్వరావు, శీలం నరసింహారావు, దివ్వల వీరయ్య ఆరు మండలాల కార్యదర్శులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.





# ప్రజలు నచ్చేలా ప్రభుత్వ పాలన

### -సమగ్ర అభివృద్ధే ప్రధాన ధ్యేయం

### -పినపాక ఏజెన్సీ అభివృద్ధి, సంక్షేమ కోసం రూ.338 కోట్లు ఖర్చు పెట్టాం

### -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్07**

ప్రజలు నచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందని, పినపాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయ్యిందన్నారు. ఇప్పటికే పినపాక ఏజెన్సీలో అభివృద్ధి, సంక్షేమం కోసం సుమారు రూ. 338 కోట్ల ఖర్చుపెట్టామన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకురాన్నుట్లు తెలిపారు. ఈ ఏడాది పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 633వర్క్కులకు గాను రూ.52.32కోట్లు ఖర్చుపెట్టామని, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీ ద్వారా స్కూల్స్ అభివృద్ధి కోసం రూ.57.33 కోట్లు, ఐటీడీఏ ఆ్వరా అమ్మా ఆదర్శ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి కోసం రూ.39.52 కోట్లు, ఎస్టీఎఫ్ ద్వారా రూ.10కోట్లు, ఇరిగేషన్‌శాఖ ద్వారా రూ.89.30కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రూ.80లక్షలు, ఐటీసీ ద్వారా సీఎస్ఆర్ నిధులు రూ.13కోట్లు, ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో రూ.9.30కోట్లు, మణుగూరు మున్సిపాలిటీలో రూ.40కోట్లు ఖర్చుపెట్టామన్నారు. పినపాక నియోజకవర్గంలో 435మంది లబ్ధిదారులకు రూ.1.52కోట్ల సీఎంఆర్ఎఫ్ ద్వారా నగదు చెక్కులు, ఎల్వోసీ ద్వారా 65మంది లబ్ధిదారులకు రూ.1.30 కోట్లు ఆర్థికసహాయం అందజేయడం జరిగిందన్నారు. ఆగస్టులో వచ్చిన వరదల వల్ల నష్టపోయిన ఒకొక్క కుటుంబానికి రూ.16,500చొప్పున 2600 కటుంబాలకు రూ.4.29కోట్లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. వరదల వల్ల చనిపోయిన ముగ్గురికి రూ.15లక్షలు అందజేశామన్నారు. పశువులకు రూ.40లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఊహించని విధంగా వరద సహాయం ప్రజలకు అందిందన్నారు. పినపాక నియోజకవర్గంలో 15,518మంది రైతులకు రూ.134 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. సన్నవడ్లకు 78,538 క్వింటాళ్లకు గాను రూ.3.92కోట్లు బోనస్‌గా ఇవ్వడం జరిగిందన్నారు. క్రాప్ డ్యామేజీ కింద రైతులకు రూ.2.21కోట్లు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిందన్నారు. మణుగూరు, కృష్ణసాగర్ ఐటీఐ కళాశాలలను అప్‌గ్రేడ్‌చేసి రాష్ట్రప్రభుత్వం ఏటీసీ సెంటర్లకు రూ.9.30కోట్లు నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేసిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 39,081మంది లబ్ధిదారులకు రూ.1.44కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. గ్యాస్ కింద 33353మంది లబ్ధిదారులకు రూ.1.76కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షన్లు 26713మందికి రూ.71.4కోట్లు, కళ్యాణలక్ష్మి 837మంది అబ్ధిదారులకు రూ.8.37కోట్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో మహిళల కోసం క్యాంటీన్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఎప్పుడూలేనివిధంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల చొప్పున ప్రోత్సాహకం రాష్ట్రప్రభుత్వం అందించిందన్నారు. ఒక్క సంవత్సరంలోనే అత్యధిక నిధులు తీసుకురావడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దఎత్తున ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తయారుచేస్తానన్నారు. పులుసుబొంత ప్రాజెక్టు నిర్మించి తీరుతానని, 2025లో నిధులు తీసుకువస్తానన్నారు. పర్యాటకంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పీర్నాకి నవీన్, కాటబోయిన నాగేశ్వరరావు, శివసైదులు, కూచిపూడి బాబు, పాల్వంచ రాములు, నిట్టా జీవరత్నం, పల్లపు తిరుమలేష్, తూపూడి శ్రీను, తరుణ్‌రెడ్డి, కనకయ్య, కొర్సా ఆనంద్, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, త్రిమూర్తులు, నరేష్, రహీం, గణేష్‌రెడ్డి, బిక్షం, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో పనిచేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసినట్లు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే, ఇట్టి ప్రథమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### 9 నుండి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవాలి

### 15, 16 తేదీల్లో పరీక్షలు

**ఖమ్మం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

ఈ నెల 15, 16 తేదీల్లో జరగబోయే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు రెండు సెషన్లుగా వుంటాయని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్షల హాల్ టికెట్లు ఈ నెల 9 నుండి డౌన్లోడ్ కు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం సెషన్ పరీక్షకు, పరీక్షా కేంద్రం గేట్ ను ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని, గేటు మూసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించరని కలెక్టర్ అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి లొకేషన్ చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని కలెక్టర్ అన్నారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఫోటో స్పష్టంగా లేకున్న, సరిగా కన్పించకున్న అభ్యర్థులు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివరిసారి చదివిన కళాశాల ప్రిన్సిపాల్ తో అటెస్ట్ చేయించి, పరీక్షా కేంద్ర ఇన్విజిలేటర్ కి అందజేయాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులు అర్హత గల స్క్రైబ్ ను/ కాంపెంసేటరి సమయాన్ని సదరం ధ్రువీకరణ/అపెండిక్స్ 3 తో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ కు సుమర్పించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**కారేపల్లి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను గుర్తించే క్రమంలో లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కప్ టోర్నమెంట్ శనివారం కారేపల్లిలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రారంభమైంది. మండల విద్యాశాఖ అధికారి జయరాజు, సూపరింటెండెంట్ రమేష్ లు మొదటగా స్నేహపూర్వకమైన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పరిచయ కార్యక్రమం అనంతరం మండల విద్యాశాఖ అధికారి జయరాజు, సూపరింటెండెంట్ రమేష్ లు కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె నుంచి నైపుణ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో మహిళలు, పురుషులకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 7, 8 వ తేదీలలో రెండు రోజులు గ్రామ పంచాయతీ స్థాయి, 10, 11, 12 తేదీలలో మూడు రోజులపాటు మండల స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు ఆరు రోజులపాటు జిల్లా స్థాయి, 27వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు ఏడు రోజులపాటు రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారందరూ ఈ పోటీలలో పాల్గొని తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి, అప్పాయిగూడెం కార్యదర్శి కృష్ణవేణి, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మాలధారుల ఇరుముళ్ళు





**కారేపల్లి, డిసెంబర్ 7 : (ప్రభాతవార్త)** మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామంలో శనివారం కనుల పండుగ అయ్యప్ప స్వామి ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. పీఠం గురుస్వామి బానోతు బాలు, అర్చక గురుస్వామి నంక సాంబ నేతృత్వంలో గ్రామంలోని 52 మంది అయ్యప్ప మాలదారులు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల దీక్ష పాటు మాల ధరించి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని వేడుకుని అనంతరం ఇరుముడితో శబరిమలకు చేరుకొని మాల దారులు తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఐదుగురితో మొదలై నేడు చిన్న గ్రామంలో 52 మంది స్వాములు అయ్యప్ప మాలధరించడం సంతోషకరమైన విషయం అని పీఠం గురుస్వామి పేర్కొన్నారు. మండల దీక్ష పార్టీ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ రమేష్ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప మాలధారులు పీఠం గురుస్వామి బాలునాయక్, శాంతి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ చేయాలి



**టేకులపల్లి, (ప్రభాత వార్త):** టేకులపల్లి మండల కేంద్రంలోని సమ్మక్క సారక్క గద్దెల సమీపంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దుర్గారావు వీరభద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూణెం బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలపై చర్చించితీర్మానాలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టి తెగల వర్గీకరణ కోసం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 1996 ఆగస్టు 6న ఆవిర్భవించిందని. ఎస్టి తెగలు వర్గీకరణ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు బహిరంగ సభలు నిర్వహించిన అన్నారు. ఎంతమంది రాజకీయ నిరుద్యోగులు 2017 సంవత్సరంలో లంబాడీలను తొలగించాలని డిమాండ్ తీసుకుని వచ్చిన ఆదివాసి సమాజాన్ని గందరగోల పరుస్తున్నారని దీనివల్ల సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని నిరుద్యోగులు నష్టపోతారని ఉమ్మడిగా ఎస్టీ రిజర్వేషన్ ఉండటం వల్ల బంజారాలకు అధిక లాభం చేగురుతుందని భారతదేశ అత్యుత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ తెగలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చిన ఎస్సీలతో పాటు ఎస్టీలలో కూడా వర్గీకరణ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాడని. ఎస్టీ వర్గీకరణ కోసం పనిచేస్తున్న తుడుం దెబ్బ 2024 ఆగస్టు 3న ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో పసురా గ్రామంలో తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశమై ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని తీర్మానం చేసిందని వరంగల్లో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎస్టీ వర్గీకరణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి 15 తలపై వేటు వేశారని. సందర్భంగా అన్ని సంఘాలు ఐక్యం కావాలని హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం పలువురు పాల్గొని ఎస్టీ వర్గీకరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు,వర్ల శ్రీను ,జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు ,ఈసం సాంబయ్య, సర్పాక కిషన్ రావు, ఇమ్మడి నాగేశ్వర రావు, సుతారి వెంకన్న, మోకాళ్ళ కన్నయ్య, వజ్జ యర్రయ్య, ఈసం క్రిష్ణ, కణితి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన నేతాజీ యువజన సంఘం



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 - (ప్రభాతవార్త):** మానవసేవే మాధవసేవ గా భావించి నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పిలుపునిచ్చారు. శనివారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మ తల్లి గుడి, బస్టాండ్ సెంటర్, సీ కాలనీ గేట్, తదితర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు నూకల రంగారావు చేతుల మీదుగా రగ్గులు, బ్రెడ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం చేస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా చలికాలంలో ఫుట్ పాత్ ల పై ఉండే నిరాశ్రయులకు రగ్గులను పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, డాక్టర్ నామా బుచ్చయ్య, సీనియర్ జర్నలిస్ట్ లు యం.డి. జైనుల బుద్దిన్, అబ్బు రాం, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి జూనియర్ అసిస్టెంట్ రేణుక, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు సొమ్మిశెట్టి భార్గవ్ సాయి, జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి రాఘవ, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, యం.డి.అబ్దుల్ రజాక్, జె.బిక్షం, సయ్యద్ అంజద్, కొమ్రరాజు విజయ్, ఓం ప్రకాష్, యం.డి.ఏజాజ్, యం.డి. ఆసిఫ్, యం.శ్రీరామ్, యం.కృష్ణ, కొల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు యాప్ పై అవగాహన



**కామేపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ళు యాప్ పై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కట్ట సురేంద్రబాబు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శులు వత్సవాయి రవికుమార్, శంకర్, ఆర్.నరసింహ, ఎం. యాకయ్య, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రాంబాబు, విజయ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో క్రీడా రంగానికి ప్రాధాన్యత



**కామేపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** క్రీడా రంగానికి ప్రజా పాలన ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ పోటీలను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు విద్యాతోపాటు క్రీడా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భావి జీవితాన్ని బంగారు మయం చేసుకోవాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి, ఐక్యమత్యంకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్‌కమిటి డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్‌కుమార్, దేవెండ్ల రామకృష్ణ, నల్లమోతు వెంకటనర్సయ్య, ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.